


PRGI NO: TGTEL/25/A5314

అర్జున్ సమాచారం

www.arjunsamaachaaram.in

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : లింగం రాజయ్య

బ్యూరో చీఫ్ : గిరవెన రాకేష్




మంచిర్యాల | హైదరాబాద్ | రంగారెడ్డి | epaper.arjun saamaacharam.com | శనివారం 8, ఆగస్టు 2026 | సంపుటి :1 సంచిక : 210 | పేజీలు : 8 , వెల.2.00



సీఎం విజయ్ భార్య

## సంచలన నిర్ణయం

తమిళనాడు ముఖ్యమంత్రి, స్టార్ హీరో విజయ్ విడాకుల వ్యవహారంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. గత కొంతకాలంగా చర్చనీయాంశంగా మారిన విజయ్--సంగీత విడాకుల కేసుకు చెంగల్పట్టు కుటుంబ న్యాయస్థానం తెరదించింది. విజయ్ భార్య సంగీత తన విడాకుల పిటిషన్‌ను ఉపసంహరించుకోవడంతో కోర్టు కేసును ముగించింది.

వివరాలు 2లో..




ఢిల్లీ జంతర్ మంతర్ ప్రాంతాన్ని ఎందుకు

## మూసివేయకూడదు: ఢిల్లీ హైకోర్టు ప్రశ్న..

దేశ రాజధానిలో నిరసనలకు ప్రధాన వేదికగా ఉన్న జంతర్ మంతర్ ప్రాంతాన్ని పూర్తిగా మూసివేయాలని కేంద్ర ప్రభుత్వం ఎందుకు ఆలోచించడం లేదని ఢిల్లీ హైకోర్టు ప్రశ్నించింది. నగరం నడిబొడ్డున జరిగే ఆందోళనలతో సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, మొత్తం నగరాన్ని అనవసరంగా బందీగా మార్చే పరిస్థితి ఉండకూడదని జస్టిస్ అమిత్ మహాజన్ వ్యాఖ్యానించారు.




జస్టిస్ యశ్వంత్ వర్మపై ఎఫ్ఐఆర్,

## విచారణకు సుప్రీంకోర్టు నిరాకరణ

అలహాబాద్ హైకోర్టు మాజీ జడ్జి జస్టిస్ యశ్వంత్ వర్మకు సుప్రీంకోర్టులో తాజాగా ఊరట లభించింది. జస్టిస్ యశ్వంత్ వర్మపై కేసు నమోదు చేయాలన్న పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం కొట్టేసింది. న్యాయవాది ఘన్‌శ్యామ్ ఉపాధ్యాయ్ ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. ఈ సందర్భంగా జస్టిస్ పి.ఎస్. నరసింహ, జస్టిస్ అలోక్ అరాధేల ధర్మాసనం పలు కీలక వ్యాఖ్యలు చేసింది. చౌకబారు పబ్లిసిటీ కోసమే ఇలాంటి పిటిషన్లు వేస్తున్నారని పిటిషనర్‌పై ధర్మాసనం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. న్యాయ వ్యవస్థను దుర్వినియోగం చేయవద్దని హితవు పలికింది.

2



2

ఇలా చేసినందుకు మా అమ్మకు

## కోపం వస్తుందేమో: రాహుల్ గాంధీ

నిత్యం రాజకీయాలతో బిజీగా ఉండే రాహుల్ గాంధీ ఇటీవల సోషల్ మీడియా వేదికగా జెన్ జీతో చిట్‌చాట్ నిర్వహి ంచారు. ఈ సందర్భంగా తన తల్లి సోనియా గాంధీ పెంపుడు కుక్క నూరీని జనాలకు పరిచయం చేశారు.

ఆందోళన వద్దు..

# నేను మీతోనే ఉన్నా

- ప్రజాస్వామ్యానికి పార్లమెంట్ అత్యున్నత దేవాలయం
- పార్లమెంట్ చరిత్రను అధ్యయనం చేయాలి
- ప్రసంగాలను ప్రభావవంతంగా కొనసాగించాలి
- రాష్ట్రాల ప్రగతిపైనే దేశాభివృద్ధి
- 'ఎన్‌డీఏ అనేది ఓ కుటుంబం
- ప్రతి ఎంపీకి అండగా ఉంటాను.
- ప్రతీ ఎంపీ నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి సారించాలి
- ప్రతిపక్ష సభ్యులతోనూ సత్సంబంధాలు కొనసాగించాలి
- ప్రధాని నరేంద్ర మోదీ



వివరాలు 2లో..

ప్రజాస్వామ్యానికి పార్లమెంట్ అత్యున్నత దేవాలయమని ప్రధాని నరేంద్ర మోదీ కొనియా డారు. పార్లమెంట్ సమావేశాల్లో ఇటీవల జరుగుతున్న ఆందోళనలు, అంతరాయాలతో కొత్తగా ఎన్నికైన ఎంపీలకు మాట్లాడే అవకాశం దక్కడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సభ సజావుగా సాగాలని, ప్రతి సభ్యుడూ తన అభిప్రాయాలను వెల్లడించేందుకు అవకాశమివ్వాలన్నారు.

పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సందర్భంగా కొత్తగా ఎన్నికైన ఎన్‌డీఏ ఎంపీలతో శుక్రవారం నిర్వహించిన అల్పాహారం కార్యక్రమంలో మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్లమెంట్ చరిత్రను అధ్యయనం చేయాలని సూచించారు. అందులోని చర్చలు, సమాచారాన్ని తెలుసుకుని తమ ప్రసంగాలను ప్రభావవంతంగా కొనసాగించాలని కోరారు. దేశాభివృద్ధి అనేది రాష్ట్రాల ప్రగతిపైనే ఆధారపడి ఉంటుందన్న ప్రధాని.. ప్రతీ ఎంపీ తన నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఆయా పురోగతి పనులకు సంబంధించి అవసరమైతే నేరుగా తన కార్యాలయాన్ని(పీఎంఓ) సంప్రదించవచ్చని ఆయన చెప్పారు.



చేనేత కార్మికుల సంక్షేమమే

## ప్రభుత్వ లక్ష్యం



2

చేనేత కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు. జాతీయ చేనేత దినోత్సవ వేడుకల్లో మంత్రి పాల్గొని ప్రసంగించారు. పీపుల్స్ ప్లాజాలో 100కు పైగా చేనేత స్టాల్స్ ప్రారంభించినట్లు తెలిపారు. ఆగస్టు 7 నుంచి 16 వరకు చేనేత వస్త్ర ప్రదర్శన కొనసాగుతుందన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ చేనేత పురస్కార గ్రహీతలను సత్కరిస్తామని చెప్పారు. చేనేత ఉత్పత్తులను కొనుగోలు చేసి నేతన్నలను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు.



2

## జోగిపేట ఏరియా ఆస్పత్రిలో నకిలీ డాక్టర్.. మంత్రి దామోదర సీరియస్

ఇంటి ముంగిటకే పౌర

## సేవలు: మంత్రి శ్రీధర్ బాబు

2



నగరంలోని బేగంపేటలో +ూఎషీఅఅవష్, ఎలక్ట్రానిక్ సర్వీసెస్ డెలివరీ సంయుక్తాధ్వర్యంలో నిర్వహించిన 'ఏఐ ట్రాన్స్ఫర్మేషన్ కాంక్లేవ్' కార్యక్రమాన్ని రాష్ట్ర సమాచార సాంకేతిక, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఘనంగా ప్రారంభించారు. పాలనలో ఆధునిక సాంకేతికతను సద్వినియోగం చేసుకోవడంపై నిర్వహించిన ఈ సదస్సులో మహారాష్ట్ర సలహాలు, అభిప్రాయాలను పంచుకున్నారు.

ప్రతిపక్షాల తప్పుడు

## ప్రచారాన్ని తిప్పికొట్టండి

సోషల్ మీడియాలో ప్రచారంతో ప్రజలను మభ్యపెట్టలేరని బీఆర్ఎస్ నేతలకు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. గత ఎన్నికల్లో వరుస ఓటములపై ఆత్మ పరిశీలన చేసుకోవాలని ఆ పార్టీ నేతలకు సూచించారు. శుక్రవారం న్యూఢిల్లీలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.



2

# ఆందోళన వద్దు.. నేను మీతోనే ఉన్నా

ప్రజాస్వామ్యానికి పార్లమెంట్ అత్యున్నత దేవాలయం

పార్లమెంట్ చరిత్రను అధ్యయనం చేయాల

ప్రసంగాలను ప్రభావవంతంగా కొనసాగించాలి

రాష్ట్రాల ప్రగతిపైనే దేశాభివృద్ధి

'ఎన్డీఏ అనేది ఓ కుటుంబం

ప్రతి ఎంపీకి అండగా ఉంటాను.

ప్రతీ ఎంపీ నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి సారించాలి

ప్రతిపక్ష సభ్యులతోనూ సత్సంబంధాలు కొనసాగించాలి

ప్రధాని నరేంద్ర మోదీ

ఇంటర్నెట్ డెస్క్: అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

ప్రజాస్వామ్యానికి పార్లమెంట్ అత్యున్నత దేవాలయమని ప్రధాని నరేంద్ర మోదీ కొనియా డారు. పార్లమెంట్ సమావేశాల్లో ఇటీవల జరుగుతున్న ఆందోళనలు, అంతరాయాలతో కొత్తగా ఎన్నికైన ఎంపీలకు మాట్లాడే అవకాశం దక్కడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సభ సజావుగా సాగాలని, ప్రతి సభ్యుడూ తన అభిప్రాయాలను వెల్లడించేందుకు అవకాశమివ్వాలన్నారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సందర్భంగా కొత్తగా ఎన్నికైన ఎన్డీఏ ఎంపీలతో శుక్రవారం నిర్వహించిన అల్పాహారం కార్యక్రమంలో మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్లమెంట్ చరిత్రను అధ్యయనం చేయాలని సూచించారు. అందులోని చర్చలు, సమాచారాన్ని తెలుసుకుని తమ ప్రసంగాలను ప్రభావవంతంగా కొనసాగించాలని కోరారు.



దేశాభివృద్ధి అనేది రాష్ట్రాల ప్రగతిపైనే ఆధారపడి ఉంటుందన్న ప్రధాని.. ప్రతీ ఎంపీ తన నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఆయా పురోగతి పనులకు సంబంధించి అవసరమైతే నేరుగా తన కార్యాలయాన్ని(పీఎంఓ) సంప్రదించవచ్చని ఆయన చెప్పారు. పేదలు, కార్మికులు, రైతులు సహా అన్ని వర్గాల ప్రజలతో ఎంపీలు కలుసుకుని వారి సమస్యలను తెలుసుకోవాలన్నారు. ఈ సమావేశానికి శివసేన నుంచి ఏడుగురు, ఎన్సీపీఐ తరపున 20 మంది, ఎన్సీపీ(అజిత్ పవార్ వర్గం) నుంచి ఇద్దరు సహా మొత్తం సుమారు 45 మంది ఎంపీలు హాజరయ్యారు. ఇటీవల టీఎంసీని వీడి ఎన్డీఏలో చేరిన ఎంపీలు, అలాగే ఉద్ధవ్ ఠాక్రే వర్గం నుంచి బయటకు వచ్చి ఏక్‌నాథ్ షిండే శివసేనలో చేరిన మాజీ శివసేన ఎంపీలకు ప్రధాని ప్రత్యేక భరోసానిచ్చారు. 'ఎన్డీఏ అనేది ఓ కుటుంబం. ఈ కూటమిలోని ప్రతి పార్టీకి చెందిన ఎంపీకి సమానమైన గౌరవం ఉంటుంది. నేను ఒక పార్టీకి మాత్రమే కాదు.. ప్రతి ఎంపీకి అండగా ఉంటాను. ఇందులో ఎలాంటి ఆందోళనా అవసరం లేదు' అని మోదీ చెప్పుకొచ్చారు. భేటీ అనంతరం ఒక్కో ఎంపీతో విడివిడిగా మాట్లాడిన మోదీ.. వారి వారి నియోజకవర్గాల పరిస్థితులు, అక్కడి ప్రజా సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలపై ఆరా తీశారు. అంతకుముందు రోజు కూడా తన నివాసంలో బీజేపీకి చెందిన 37 మంది ఎంపీలతో విందు నిర్వహించారు మోదీ. పాలన, పార్లమెంటు వ్యవహారాలు, ప్రజా సేవలపై వారితో అభిప్రాయాలు పంచుకున్నారు. అలాగే ఢిల్లీలోని రాజకీయ ప్రచారాల ప్రభావానికి లోనుకాకుండా ఉండాలని, ప్రతిపక్ష సభ్యులతోనూ సత్సంబంధాలు కొనసాగించాలని ఎంపీలకు మోదీ సూచించినట్లు తెలుస్తోంది.



## సీఎం విజయ్ భార్య సంచలన నిర్ణయం

ఇంటర్నెట్ డెస్క్: అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

తమిళనాడు ముఖ్యమంత్రి, స్టార్ హీరో విజయ్ విడాకుల వ్యవహారంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. గత కొంతకాలంగా చర్చనీయాంశంగా మారిన విజయ్--సంగీత విడాకుల కేసుకు చెంగల్పట్టు కుటుంబ న్యాయస్థానం తెరదించింది. విజయ్ భార్య సంగీత తన విడాకుల పిటిషన్‌ను ఉపసంహరించుకోవడంతో కోర్టు కేసును ముగించింది. కొన్ని నెలలుగా ఈ కేసు పలుమార్లు విచారణకు వచ్చినప్పటికీ వివిధ కారణాలతో వాయిదా పడుతూ వచ్చింది. తాజాగా జరిగిన విచారణలో సంగీత తన పిటిషన్‌ను ఉపసంహరించుకోవాలని నిర్ణయించినట్లు కోర్టుకు తెలియజేశారు. దీంతో చెంగల్పట్టు కుటుంబ న్యాయస్థానం విడాకుల కేసును అధికారికంగా ముగించింది. విజయ్ తరఫు న్యాయవాదులు గత విచారణల్లో తమిళనాడు శాసనసభ సమావేశాలు, ముఖ్యమంత్రి హోదాకు సంబంధించిన అధికారిక బాధ్యతలు, భద్రతా కారణాల వల్ల వ్యక్తిగత హాజరు కావడానికి ఇబ్బందులు ఉన్నాయని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. మరోవైపు సంగీత తరఫు న్యాయవాది కూడా విచారణను వేగవంతం చేయాలని కోరారు. అయితే తాజా పరిణామంతో కేసు పూర్తిగా ముగిసింది.

## ఢిల్లీ జంతర్ మంతర్ ప్రాంతాన్ని ఎందుకు మూసివేయకూడదు: ఢిల్లీ హైకోర్టు ప్రశ్న..

న్యూఢిల్లీ: అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

దేశ రాజధానిలో నిరసనలకు ప్రధాన వేదికగా ఉన్న జంతర్ మంతర్ ప్రాంతాన్ని పూర్తిగా మూసివేయాలని కేంద్ర ప్రభుత్వం ఎందుకు ఆలోచించడం లేదని ఢిల్లీ హైకోర్టు ప్రశ్నించింది. నగరం నడిబొడ్డున జరిగే ఆందోళనలతో సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, మొత్తం నగరాన్ని అనవసరంగా బందీగా మార్చే పరిస్థితి ఉండకూడదని జస్టిస్ అమిత్ మహాజన్ వ్యాఖ్యానించారు. జంతర్ మంతర్‌ను నిరసనల కోసం కొనసాగించాలా, వద్దా? అనేది ప్రభుత్వ నిర్ణయమే అయినప్పటికీ, తన వ్యక్తిగత అభిప్రాయం ప్రకారం ఇలాంటి కార్యక్రమాలు జరగకూడదని ఆయన స్పష్టం చేశారు. కిస్టియన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిటీ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా జస్టిస్ అమిత్ మహాజన్ ఈ వ్యాఖ్యలు చేశారు. జంతర్ మంతర్ వద్ద శాంతియుత నిరసనకు అనుమతి కోరుతూ జులైలోనే దరఖాస్తు చేసుకున్నప్పటికీ.. ఢిల్లీ పోలీసులు ఇప్పటివరకు అనుమతి ఇవ్వడం కానీ, తిరస్కరించడం కానీ చేయలేదని కోర్టుకు పిటిషనర్ తరఫు న్యాయవాది సంజయ్ ఘోష్ తెలిపారు. నిరసనకు గరిష్ఠంగా 75 మంది మాత్రమే హాజరవుతారని, అయినప్పటికీ పోలీసులు దరఖాస్తుపై ఎలాంటి నిర్ణయం తీసుకోవడం లేదని ఆయన వాదించారు. ఈ సందర్భంగా జంతర్‌మంతర్‌ను ఎందుకు మూసివేయకూడదని జస్టిస్ మహాజన్ ప్రశ్నించారు. నగరంలో ఇలాంటి నిరసనలు జరగకూడదనేది తన అభిప్రాయమన్నారు. అది ప్రభుత్వ నిర్ణయమే అయినప్పటికీ.. నగర ప్రజలందరినీ ఎందుకు ఇబ్బందులకు గురిచేయాలని న్యాయమూర్తి ప్రశ్నించారు. జంతర్ మంతర్‌ను నిరసనల కోసం ప్రత్యేక ప్రదేశంగా కొనసాగించాలా, లేదా? అనే అంశాన్ని సుప్రీంకోర్టు ఇప్పటికే పరిశీలిస్తోందని కేంద్రం తరఫున హాజరైన అదనపు సొలిసిటర్ జనరల్ చేతన్ శర్మ కోర్టుకు తెలిపారు. దీనిపై జస్టిస్ మహాజన్ స్పందిస్తూ తన వ్యక్తిగత అభిప్రాయం ప్రకారం అక్కడ నిరసనలు జరగకూడదని మరోసారి స్పష్టం చేశారు. అయితే, ఢిల్లీలో శాంతియుత, ప్రజాస్వామ్యబద్ధమైన నిరసనలకు అవకాశం ఉండదా? అని సంజయ్ ఘోష్ ప్రశ్నించారు. అది పోలీసులు నిర్ణయించాల్సిన విషయమని, నగరంలో నిరసనలకు అవకాశం కల్పించడం సాధ్యం కాకపోతే వారు తగిన నిర్ణయం తీసుకుంటారని జస్టిస్ మహాజన్ సమాధానమిచ్చారు. అయితే ఢిల్లీలో ప్రజాస్వామ్య నిరసనలకు అవకాశం లేదని ప్రభుత్వం బహిరంగంగా చెప్పాలని, తాము దానిని అంగీకరిస్తామని ఘోష్ అన్నారు. తాను ప్రజాస్వామ్య నిరసనలకు వ్యతిరేకం కాదని, వాటి వల్ల సాధారణ ప్రజా జీవనం స్తంభించకూడదనే అంశాన్నే ప్రస్తావిస్తున్నానని జస్టిస్ మహాజన్ చెప్పారు. షాహీన్‌బాగ్ కేసులో సుప్రీంకోర్టు శాంతియుత నిరసన హక్కును గుర్తించిందని సంజయ్ ఘోష్ గుర్తు చేయగా.. 'అవును.. కానీ నగరాన్ని బందీగా మార్చకూడదు కదా' అని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. అనంతరం ఆల్ ఇండియా దళిత్ క్రిస్టియన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిటీ దాఖలు చేసిన నిరసన అనుమతి దరఖాస్తుపై ఆగస్టు 8లోగా నిర్ణయం తీసుకోవాలని ఢిల్లీ పోలీసులను హైకోర్టు ఆదేశించింది.

## జస్టిస్ యశ్వంత్ వర్మపై ఎఫ్ఐఆర్, విచారణకు సుప్రీంకోర్టు నిరాకరణ

ఇంటర్నెట్ డెస్క్: అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

అలహాబాద్ హైకోర్టు మాజీ జడ్జి జస్టిస్ యశ్వంత్ వర్మకు సుప్రీంకోర్టులో తాజాగా ఊరట లభించింది. జస్టిస్ యశ్వంత్ వర్మపై కేసు నమోదు చేయాలన్న పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం కొట్టేసింది. న్యాయవాది ఘన్‌శ్యామ్ ఉపాధ్యాయ్ ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. ఈ సందర్భంగా జస్టిస్ పి.ఎస్. నరసింహ, జస్టిస్ అలోక్ అరాధేల ధర్మాసనం పలు కీలక వ్యాఖ్యలు చేసింది. చౌకబారు పబ్లిసిటీ కోసమే ఇలాంటి పిటిషన్లు వేస్తున్నారని పిటిషనర్‌పై ధర్మాసనం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. న్యాయ వ్యవస్థను దుర్వినియోగం చేయవద్దని హితవు పలికింది. ఇదే అంశంపై గతంలోనూ వచ్చిన పిటిషన్‌నూ కొట్టివేశామని సుప్రీంకోర్టు ధర్మాసనం గుర్తు చేసింది. గతేడాది ఢిల్లీలోని మాజీ న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ నివాసంలో అగ్నిప్రమాదం వేళ నోట్ల కట్టలు కనిపించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఆయనపై అవినీతి ఆరోపణలు రావడంతో లోక్‌సభలో అభిశంసన ప్రక్రియ కూడా ప్రారంభమైంది. ఈ లోపే ఏప్రిల్ 9న జడ్జి పదవికి వర్మ రాజీనామా చేశారు. అయితే, యశ్వంత్ వర్మ తన పదవికి రాజీనామా చేసినా నేరపూరిత బాధ్యత తొలగిపోదని ఉపాధ్యాయ్ వాదించే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో కోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. లాయర్ అయి ఉండి చౌకబారు ప్రచారం కోసం పిటిషన్లు వేస్తున్నారని ఆక్షేపించింది. ఆయన పిటిషన్‌ను తోసిపుచ్చింది.

## ఇలా చేసినందుకు మా అమ్మకు కోపం వస్తుందేమో: రాహుల్ గాంధీ

ఇంటర్నెట్ డెస్క్:

నిత్యం రాజకీయాలతో బిజీగా ఉండే రాహుల్ గాంధీ ఇటీవల సోషల్ మీడియా వేదికగా జెన్ జీతో చిట్‌చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా తన తల్లి సోనియా గాంధీ పెంపుడు కుక్క నూరీని జనాలకు పరిచయం చేశారు. పెంపుడు జంతువులపై తన అభిప్రాయాలను పంచుకున్నారు. ఆస్క్ మీ ఎనీథింగ్ పోల్ సందర్భంగా జెన్ జీ యువతతో రాహుల్ ముచ్చటించారు. 'జెన్ జీ, విద్యార్థులు నన్ను ఏమైనా అడగండి.. నాకు వీలైనంత వరకూ సమాధానాలు ఇస్తా' అని రాహుల్ అన్నారు. పెంపుడు కుక్కతో పాటు రాహుల్ కనిపించడంతో సంభాషణ సహజంగానే వాటిపై మళ్లింది. ఓ నెటిజన్ మాట్లాడుతూ డాగ్ పేరెంట్‌గా మీకు బాగా నచ్చిన విషయం ఏమిటని ప్రశ్నించారు. దీనికి రాహుల్ స్పందిస్తూ తనని తాను డాగ్ పేరెంట్‌గా భావించనని స్పష్టం చేశారు. తనతో పాటు ఉన్న కుక్క పేరు నూరీ అని, అది తన తల్లి సోనియా గాంధీ పెంపుడు శునకమని రాహుల్ చెప్పారు. 'నేను డాగ్ పేరెంట్‌ని కాను. ఎందుకంటే.. మనతో పాటు కలిసి ఈ భూమ్మీద ఇతర జీవాలు ఉంటున్నాయని నేను విశ్వసిస్తాను. అవి మన సొంతం కాదు. వాటితో మనం గౌరవంగా, ఆప్యాయంగా ఉండాలని నమ్ముతాను' అని అన్నారు. ఆ తరువాత నూరీ వైపు తిరిగి నీ అభిప్రాయం ఇదేగా అని సరదాగా కామెంట్ చేశారు. నూరీని ఇలా కెమెరా ముందుకు తెచ్చినందుకు తన తల్లికి కోపం రావచ్చని కూడా అన్నారు. అయితే, సమస్యను తరువాత హ్యాండిల్ చేసుకుంటానంటూ చమత్కరించారు. జాక్ రసెల్ టెరియర్ జాతికి చెందిన నూరీని రాహుల్ గాంధీ 2023లో ఉత్తర గోవా నుంచి తీసుకొచ్చారు. ఇటీవల కాలంలో అనేక మంది పెంపుడు జంతువులను పెంచుకుంటున్న విషయం తెలిసిందే. అంతేకాకుండా, పెంపుడు జంతువులను తమ కన్నబిడ్డల్లా జాగ్రత్తగా చూసుకుంటున్నారు. తాము పెట్ పేరెంట్స్ అంటూ కనిపించిన వారికల్లా మురిసిపోతూ చెప్పుకుంటున్నారు.

## చేనేత కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

హైదరాబాద్, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

: చేనేత కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు. జాతీయ చేనేత దినోత్సవ వేడుకల్లో మంత్రి పాల్గొని ప్రసంగించారు. పీపుల్స్ ప్లాజాలో 100కు పైగా చేనేత స్టాల్స్ ప్రారంభించినట్లు తెలిపారు. ఆగస్టు 7 నుంచి 16 వరకు చేనేత వస్త్ర ప్రదర్శన కొనసాగుతుందన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ చేనేత పురస్కార గ్రహీతలను సత్కరిస్తామని చెప్పారు. చేనేత ఉత్పత్తులను కొనుగోలు చేసి నేతన్నలను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. భారతీయ సంస్కృతి, వారసత్వానికి చేనేత ప్రతీకన్నారు. గద్వాల, పోచంపల్లి, నారాయణపేట చేనేతకు ప్రపంచస్థాయిలో గుర్తింపు ఉందని మంత్రి తెలిపారు. చేనేత కార్మికుల జియో ట్యాగింగ్‌లో తెలంగాణ అగ్రస్థానంలో ఉందన్నారు. ××ు ద్వారా యువతకు ఆధునిక చేనేత నైపుణ్య శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. 'నేతన్న భరోసా' కింద ఏడాదికి రూ.18 వేల ఆర్థిక సాయం అందజేస్తున్నామని, 'నేతన్నకు భద్రత' పథకంలో రూ.5 లక్షల బీమా సౌకర్యాన్ని కల్పించినట్లు తెలిపారు. చేనేత రుణమాఫీకి రూ.49.27 కోట్లు విడుదల చేశామన్నారు. చేనేత రంగానికి మొత్తం రూ.980 కోట్లు ప్రభుత్వ విడుదల చేసినట్లు చెప్పారు. వేములవాడ యార్న్ డిపో ద్వారా 3096 మెట్రిక్ టన్నుల నూలు సరఫరా అవుతోందని అన్నారు. పెండింగ్‌లో ఉన్న చేనేత సహకార సంఘాల ఎన్నికలు నిర్వహిస్తామన్నారు. రైతన్నకు, నేతన్నకు కాంగ్రెస్ ప్రభుత్వం సమాన ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి తుమ్మల నాగేశ్వరావు పేర్కొన్నారు.

## ఇంటి ముంగిటకే పౌర సేవలు: మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్,

నగరంలోని బేగంపేటలో +ూఎషిశీఅఅవష్, ఎలక్ట్రానిక్ సర్వీసెస్ డెలివరీ సంయుక్తాధ్వర్యంలో నిర్వహించిన 'ఏఐ ట్రాన్స్ఫర్మేషన్ కాంక్లేవ్' కార్యక్రమాన్ని రాష్ట్ర సమాచార సాంకేతిక, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఘనంగా ప్రారంభించారు. పాలనలో ఆధునిక సాంకేతికతను సద్వినియోగం చేసుకోవడంపై నిర్వహించిన ఈ సదస్సులో మహారాష్ట్ర సీఎంవో చీఫ్ ఎకనమిక్ అడ్వైజర్, మిత్రా సీఈవో ప్రవీణ్ పరదేశి, సెంటర్ ఫర్ రైల్వే ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ ఎండీ జీవీఎల్ సత్యకుమార్, నేషనల్ ఇంటర్నెట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా సీఈవో డా.దేవేష్ త్యాగి, అలాగే డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ అడిషనల్ సెక్రటరీ సౌరభ్ కె.తివారీ వంటి ప్రముఖ అధికారులు పాల్గొని తమ ఆమోదయోగ్యమైన సలహాలు, అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ..'ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), క్లౌడ్ కంప్యూటింగ్, డేటా అనలిటిక్స్, డిజిటల్ ప్లాట్‌ఫార్మ్‌లకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాం. త్వరలోనే డిజిటల్ అసెంబ్లీ, డిజిటల్ కౌన్సిల్‌తో పాటు మోసాలకు తావులేని బ్లాక్‌చెయిన్ ఆధారిత సర్టిఫికెట్ల సేవలను అందుబాటులోకి తెస్తున్నాం. టీ-ఫైబర్ ద్వారా దాదాపు 80 లక్షలకు పైగా గ్రామీణ కుటుంబాలకు డిజిటల్ కనెక్టివిటీ అందించడమే లక్ష్యం. అలాగే, వృద్ధులు, దివ్యాంగులకు పౌర సేవలను నేరుగా ఇంటి ముంగిటకే త్వరలో అందిస్తాం. 'డిజిటల్ ఆఫీస్' ప్రాజెక్ట్ ద్వారా పేపర్ లెస్ గవర్నెన్స్‌ను వేగవంతం చేస్తాం. 20కి పైగా ప్రభుత్వ శాఖలను ఒకే తాటిపైకి తెచ్చేలా రియల్ టైమ్ గవర్నమెంట్ డ్యాష్ బోర్డును సైతం రూపొందిస్తున్నాం' అని అన్నారు.

## ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టండి: పార్టీ శ్రేణులకు ఎంపీ చామల పిలుపు

న్యూఢిల్లీ, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

సోషల్ మీడియాలో ప్రచారంతో ప్రజలను మభ్యపెట్టలేరని బీఆర్ఎస్ నేతలకు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. గత ఎన్నికల్లో వరుస ఓటములపై ఆత్మ పరిశీలన చేసుకోవాలని ఆ పార్టీ నేతలకు సూచించారు. శుక్రవారం న్యూఢిల్లీలో ఆయన మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డిపై జరుగుతున్న ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పార్టీ ప్రచారంపై ప్రతి కాంగ్రెస్ నేతకు బాధ్యత ఉందని అన్నారు. జిల్లా, మండల స్థాయిలో స్పోక్స్ పర్సన్లను నియమిస్తామని తెలిపారు. మండల అధ్యక్షులు వారానికి ఓ సారి ప్రెస్ మీట్ పెట్టాలని వారిని ఆదేశించారు. పోలవరం - బనకచర్ల విషయంలో కేంద్రం వెనక్కి తగ్గడానికి సీఎం రేవంత్‌తోపాటు ఉత్తమ్ కుమార్ రెడ్డి కృషే కారణమని ఎంపీ చామల పేర్కొన్నారు. తెలంగాణకు 200 టీఎంసీల నీటి విషయంలో వాస్తవాలను ప్రజలకు చెప్పాలని బీఆర్ఎస్ నేతలకు ఈ సందర్భంగా ఆయన సూచించారు. విద్యా వ్యవస్థలో నాణ్యత, స్కిల్ డెవలప్‌మెంట్ పెంపుపై సీఎం రేవంత్ దృష్టిపెడుతున్నారని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలోనే టీఎస్‌పీఎస్సీ, టెన్త్ పేపర్లు లీకు అయ్యాయని గుర్తు చేశారు. తప్పుడు సమాచారాన్ని సోషల్ మీడియా ద్వారా గంటల్లోనే తిప్పికొట్టాలని పార్టీ శ్రేణులకు ఆయన వివరించారు. బీఆర్ఎస్, బీజేపీ తప్పుడు ప్రచారాన్ని ఎదుర్కొనేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందన్నారు. తెలంగాణ పీసీసీ మీడియా, పబ్లిసిటీ సెల్ చైర్మన్‌గా తనను నియమించినందుకు ఏఐసీసీ అగ్రనేతలు, సీఎం రేవంత్ రెడ్డితోపాటు పీసీసీ ప్రెసిడెంట్‌కు ఈ సందర్భంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. తనపై నమ్మకంతో టీపీసీసీ మీడియా, పబ్లిసిటీ చైర్మన్ పదవి ఇచ్చినందుకు వారికి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కృతజ్ఞతలు చెప్పారు.

## జోగిపేట ఏరియా ఆస్పత్రిలో నకిలీ డాక్టర్.. మంత్రి దామోదర సీరియస్

సంగారెడ్డి,

వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఇలాఖాలో ఫేక్ డాక్టర్ బాగోతం వెలుగుచూసింది. జోగిపేట ఏరియా ఆస్పత్రిలో నకిలీ డాక్టర్ వ్యవహారం బయటపడింది. ప్రభుత్వ డాక్టర్ రమేశ్ తన స్థానంలో ప్రైవేట్ వైద్యుడితో ఉద్యోగం చేయిస్తున్నారు. డిప్యూటీ సివిల్ సర్జన్ జనరల్ మెడిసిన్ డాక్టర్ రమేశ్ స్థానంలో ప్రైవేటు డెంటల్ వైద్యుడు రవి డాక్టర్‌గా చెలామణి అవుతున్నారు. వైద్యారోగ్య శాఖ విచారణలో ఈ విషయం బయడపింది. ఈ ఘటనపై మంత్రి దామోదర రాజనర్సింహ సీరియస్ అయ్యారు. డ్యూటీకి డుమ్మా కొడుతూ తన స్థానంలో వేరొకరితో డ్యూటీ చేయిస్తున్న రమేశ్‌ను సస్పెండ్ చేశారు. ఈ వ్యవహారంపై పూర్తిస్థాయి విచారణకు ఆదేశాలు జారీ చేశారు. ఆస్పత్రి సూపరింటెండెంట్‌పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శిని మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశించారు.

# జగన్ అండ్ కోని కంట్రోల్ చేయడం 2 నిముషాల పని

**రాజకీయ ముసుగులో రౌడీయిజం చేస్తున్న వైకాపా**

**డిఎస్సీపై కావాలనే నానా యాగీ చేస్తున్నారు**

**పొగాకు రైతుల వద్దకు వెళ్లి హంగామా చేశారు**


**రైతన్నల పొలాలను ధ్వంసం చేసి..వారిని క్షోభ పెట్టారు**

**జగన్ అరాచకాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించాలి**

**కేబినేట్‌లో మంత్రులతో సిఎం చంద్రబాబు**

**అమరావతి,**

జగన్ అండ్ కో చేస్తున్న అరాచకాలను కంట్రోల్ చేయడానికి తనకు రెండు నిమిషాలు చాలని సీఎం చంద్రబాబు మంత్రులతో అన్నారు. కానీ రాజకీయ ముసుగులో వారు నేరాలు చేస్తున్నారని ఆగ్రహించారు. డీఎస్సీపై చేస్తున్న రాద్ధాంతాన్ని కూడా అందరూ గమనిస్తున్నారని తెలిపారు. అన్ని విషయాలు డీఎస్సీపై మనం ప్రజలకు వివరించామని అన్నారు. వైసీపీ నేతలు కోర్టులతో కూడా చీవాట్లు పడ్డారని విమర్శించారు. చంద్రబాబు నాయుడు అధ్యక్షతన గురువారం రాష్ట్ర సచివాలయంలో మంత్రి మండలి సమావేశం జరిగింది. ఈ కేబినెట్ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రులకు సీఎం దిశానిర్దేశం చేశారు. మూడున్నర గంటల పాటు ఆయా అంశాలపై ముఖ్యమంత్రి చర్చించారు. స్థానిక ఎన్నికలకు మంత్రులు, కూటమి నేతలు సిద్ధంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. కోర్టుల చీవాట్లు పెట్టినా వైసీపీ నేతలు యాగీ చేస్తున్నారని ఆగ్రహించారు. డీఎస్సీపై వైసీపీ నేతలు ఇప్పుడు ధర్నాలు చేయడం ఏంటని సీఎం చంద్రబాబు



ప్రశ్నించారు. వైసీపీ నేతలకు అసలు రిజర్వేషన్ల గురించి తెలియదని విమర్శించారు. డీఎస్సీలో హారిజాంటల్, వర్టికల్ రిజర్వేషన్లపై.. అందరికీ తెలపాల్సిన బాధ్యత మంత్రులదేనని ఆదేశించారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నిన్న దేవరపల్లిలో పర్యటన సందర్భంగా రైతన్నల పొలాలను గొడ్డలి పార్టీ శ్రేణులు నాశనం చేశాయని ధ్వజమెత్తారు. ఓ మహిళ చిరు వ్యాపారి పొట్టగొట్టడంతో పాటు హిందూ దేవుళ్ల చిత్ర పటాలు పగలకొట్టడం ఆక్షేపణీయమని అన్నారు. పొగాకు బేళ్లను తొక్కి నాశనం చేసి పరామర్శ ముసుగు తగిలించుకున్నారని ఆగ్రహించారు. అనేకమంది రైతులు తనకు మెసేజ్‌లు పంపారని తెలిపారు. తమ పంట దెబ్బతిందని అన్నదాతలు తనకు వివరించారని అన్నారు. చివరకు జగన్ పరామర్శలు అంటే జనం భయపడే పరిస్థితి వచ్చిందని విమర్శించారు. ఈ నెలాఖరుకు వెలుగొండ ప్రాజెక్ట్‌ను ప్రారంభిస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. ప్రకాశం జిల్లా ప్రజలకు తాగునీటి కోసం నీళ్లు ఇస్తామని వెల్లడించారు. ఎల్‌నినో గురించి మంత్రులు ప్రజలకు తెలపాలని సూచించారు. ఇంత వర్షాభావం ఉన్న కూడా మంచినీటికి కూడా మనం నీళ్లు ఇస్తున్నామనేది ప్రజలకు వివరించాలని అన్నారు. భోగాపురం విమానాశ్రయం ప్రారంభం సందర్భంగా తొలిసారి థింసా గిరిజన నృత్యానికి గిన్నిస్ రికార్డు వచ్చిందని ప్రస్తావించారు. ఈ ఎయిర్‌పోర్ట్ ప్రారంభోత్సవం ఉత్తరాంధ్ర ప్రజల్లో ఓ సెంటిమెంట్‌ను తీసుకువచ్చిందని తెలిపారు. తమ ప్రభుత్వంలో ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. అక్కడ ల్యాండింగ్ కూడా సముద్రం మీద నుంచి వచ్చే విధంగా ఏర్పాటు చేశామని వివరించారు. స్వర్ణాంధ్ర, వికసిత భారత్ ఈ రెండు స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా మంత్రుల ప్రసంగాల్లో ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. క్వాంటం వ్యాలీ జనవరిలో ప్రారంభమవు తుందని ప్రకటించారు. 'దిశా' అనేది అసలు చట్టం రూపం నోచుకోలేదని సీఎం తెలిపారు. అయినా 'దిశా' పోలీస్ స్టేషన్లు, వాహనాలని చెప్పి హడావుడి చేశారని దుయ్యబట్టారు. 'దిశా' చట్టం అని పంపితే కేంద్రప్రభుత్వం తిరస్కరించి వెనక్కు పంపిందని ప్రస్తావించారు. రాజకీయ పార్టీల ముసుగులో క్రిమినల్స్ తయారవుతున్నారని మండిపడ్డారు. ప్రశాంతంగా ఉండే జిల్లాల్లో శాంతిభద్రతల సమస్యను సృష్టిస్తున్నారని దుయ్యబట్టారు. జగన్ మీటింగ్ అంటే లైసెన్స్ ఇచ్చినట్లుగా మందు తాగించి ప్రజలను తరలిస్తున్నారని ధ్వజమెత్తారు. గంజాయి బ్యాచ్‌ను జెన్ జీ అని చెప్పుకోవడం గొడ్డలి పార్టీకే చెల్లిందని ఎద్దేవా చేశారు. పొగాకు రైతులకు కూటమి ప్రభుత్వం చేస్తున్న లబ్దిని ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యతను మంత్రులే తీసుకోవాలని ఆదేశించారు. ఆక్వా రైతులకు ఆక్వాజోన్, నాన్ ఆక్వాజోన్ అనే తేడా లేకుండా రూ.1100కోట్లు విద్యుత్ రాయితీలు ఇచ్చామని ప్రస్తావించారు. ఆక్వా ఫీడ్ ఎక్స్‌పోర్ట్ 50శాతం తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం సానుకూలత వ్యక్తం చేసిందని తెలిపారు. అగ్రిగోల్డ్ అంశంపై కేబినెట్‌లో సీఎం చంద్రబాబు సుదీర్ఘంగా చర్చించారు. అగ్రిగోల్డ్ వ్యవహారంలో కేబినెట్ సబ్ కమిటీ చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. అగ్రిగోల్డ్ బాధితులు 11 రాష్ట్రాల్లో ఉన్నారని చెప్పారు. అగ్రిగోల్డ్ బాధితులకు సాధ్యమైనంతవరకు త్వరగా పరిష్కారం చూపాలని ఆదేశించారు. భూములు వేలం వేయడంలో సరైన ధర రావాలని సూచించారు. బాధితులకు న్యాయం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. వేలంతో పాటు ఇతర ప్రత్యామ్నాయాలు కూడా చూడాలని కేబినెట్ సబ్ కమిటీకు సూచించారు. ఇప్పటికే 15 ఏళ్లు పూర్తి అయిందని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరికి న్యాయం జరిగే విధంగా చూడాలని ఆదేశించారు. కేబినెట్ సబ్ కమిటీ ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశర చేశారు. ఈ నెల 13వ తేదీన సీడ్ యాక్సెస్ రోడ్డును ప్రారంభిస్తామని మంత్రి నారాయణ తెలిపారు. సీడ్ యాక్సెస్ రోడ్డులో సీఎం కాన్వాయ్ ప్రయాణించి నేరుగా ఎమ్మెల్యే క్వార్టర్స్ వద్దకు వస్తుందని వెల్లడించారు. అక్కడ వాటి తాళాలను ముఖ్యమంత్రికి అందజేస్తారని చెప్పారు. విజయదశమి నాటికి మంత్రుల క్వార్టర్స్‌ను సిద్ధం చేస్తామని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

# వివాహ రద్దు ఫత్వాలు చెల్లవు

**మతపరమైన కమిటీలకు అధికారం లేదు**

**మధ్యప్రదేశ్ హైకోర్టు సంచలన తీర్పు**


**భోపాల్,**

మసీదు కమిటీ ఫత్వాపై మధ్యప్రదేశ్ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. వివాహాన్ని రద్దు చేసే అధికారం ఏ మతపరమైన సంస్థలు, కమిటీలు, లేదా సెమినరీలకు లేదని స్పష్టం చేసింది. కేవలం మసీదు కమిటీ జారీ చేసిన ఫత్వా ఆధారంగా వివాహ బంధం రద్దు అయినట్లు పరిగణించలేమని తేల్చిచెప్పింది. చట్టబద్ధమైన పక్రియను అనుసరించి రాజ్యాంగబద్ధమైన ఫ్యామిలీ కోర్టుల ద్వారానే విడాకులు పొందాల్సి ఉంటుందని న్యాయస్థానం పేర్కొంది. ఈ సందర్భంగా జస్టిస్ వివేక్ జైన్ ధర్మాసనం తీర్పు వెలువరించింది. విచారణ సందర్భంగా భోపాల్ 'దారుల్-దఫా మసాజిద్ కమిటీ' జారీ చేసిన ఫత్వా ఆధారంగా తన వివాహ బంధం రద్దు అయినట్లు ప్రకటించాలని కోరిన ఓ భర్త అభ్యర్థనను ధర్మాసనం తిరస్కరించింది. ఫత్వాకు స్వతంత్రంగా చట్టపరమైన గుర్తింపు లేదని, అది కోర్టు తీర్పునకు ప్రత్యామ్నాయం కాదని స్పష్టం చేసింది. వివాహ రద్దు వంటి అంశాల్లో తుది నిర్ణయం తీసుకునే అధికారం కేవలం కోర్టులకే ఉంటుందని వెల్లడించింది. అయితే, విడాకులు కోరే వ్యక్తికి చట్టప్రకారం సంబంధిత ఫ్యామిలీ కోర్టును ఆశ్రయించి విడాకులు పొందే హక్కు ఉంటుందని హైకోర్టు స్పష్టం చేసింది. వివాహ రద్దు పిటిషన్ దాఖలు చేస్తే, దానిని సంబంధిత కోర్టు నిబంధనల ప్రకారం విచారిస్తుందని పేర్కొంది. కాగా, ఈ తీర్పు మతపరమైన ఫత్వాల చట్టబద్ధత, వివాహ రద్దు పక్రియపై కీలకమైన స్పష్టతను ఇచ్చిందని న్యాయవర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# రాజకీయంగా తనపై కక్షసాధింపు చేపట్టారన్న తేజ్‌పాల్

**ముంబై,**

: తెహల్కా మాజీ ఎడిటర్ తరుణ్ తేజ్‌పాల్‌కు పదేళ్ల జైలు శిక్ష పడింది. 2013లో నమోదైన లైంగిక దాడి కేసులో బాంబే హైకోర్టు గోవా బెంచ్ కీలక తీర్పు వెలువరించింది. పదేళ్ల జైలు శిక్షతో పాటు రూ.5 లక్షల జరిమానా కూడా విధించింది. అతడు రెండు వారాల్లో లొంగిపోవాలని ఆదేశించింది. 2013లో జూనియర్ సహోద్యోగినిపై అత్యాచారం చేసిన కేసులో తేజ్‌పాల్‌ను దోషిగా తేల్చిన బాంబే హైకోర్టు తాజాగా శిక్షను ఖరారు చేసింది. గతంలో ట్రయల్ కోర్టు ఈయనను నిర్దోషిగా ప్రకటించింది. ఆ తీర్పును బాంబే హైకోర్టు రద్దు చేసింది. 2013లో గోవాలో జరిగిన ఒక కార్యక్రమంలో హోటల్ లిఫ్ట్‌లో తనపై తేజ్‌పాల్ లైంగిక దాడికి పాల్పడ్డారని బాధితురాలు ఆరోపించారు. దీంతో అదే ఏడాది నవంబర్‌లో అతడిని అరెస్ట్ చేశారు. విచారణ అనంతరం 2021లో గోవా ట్రయల్ కోర్టు తేజ్‌పాల్‌ను నిర్దోషిగా ప్రకటించింది. అయితే ఆ తీర్పును గోవా ప్రభుత్వం బాంబే హైకోర్టులో సవాలు చేసింది. అప్పీల్‌ను విచారించిన హైకోర్టు ట్రయల్ కోర్టు తీర్పును కొట్టివేస్తూ తేజ్‌పాల్‌ను దోషిగా నిర్ధారించింది. పదేళ్ల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించింది. కాగా, ఈ కేసులో తానే బాధితుడినని తేజ్‌పాల్ పేర్కొన్నారు. తాను ఎలాంటి తప్పూ చేయలేదని, తాను నిర్దోషినని పేర్కొంటూ ఈ తీర్పును సుప్రీంకోర్టులో సవాలు చేస్తానని వెల్లడించారు. తీర్పు వెలువడిన అనంతరం మీడియాతో మాట్లాడిన తేజ్‌పాల్, 'నేను ఎలాంటి నేరమూ చేయలేదు. ఈ తీర్పుతో నేను ఏకీభవించడం లేదు. న్యాయం కోసం సుప్రీంకోర్టును ఆశ్రయిస్తాను' అని చెప్పారు. ఉమర్ ఖలీద్, షర్జీల్ ఇమామ్, సురేంద్ర గాడ్లింగ్ లాగానే తానూ రాజకీయ కక్షసాధింపునకు గురయ్యానని తేజ్‌పాల్ పేర్కొన్నారు. తెహెల్కా చేసిన దర్యాప్తు కథనాల వల్ల కొందరి రాజకీయ ప్రయోజనాలకు నష్టం కలిగిందని, అందుకే తనపై కేసు పెట్టారని ఆయన ఆరోపించారు. కోర్టు తీర్పు అనంతరం తరుణ్ తేజ్‌పాల్ మీడియాతో మాట్లాడారు. తనపై కొందరు గత 13 ఏళ్లుగా ప్రతీకారంతో రగిలిపోతున్నారని అన్నారు. ఈ కేసులో తనను పదిసార్లు నిర్దోషిగా ప్రకటించి విడుదల చేసే ఆధారాలు తన వద్ద ఉన్నాయని చెప్పారు. న్యాయవ్యవస్థపై తనకు పూర్తి విశ్వాసం ఉందని, దీనిపై త్వరలో



సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఉమర్ ఖాలిద్, షర్జీల్ ఇమామ్, భీమా కోరేగావ్ కేసులో అరెస్టైన సురేంద్ర గాడ్లింగ్ పేర్లను తేజ్‌పాల్ ప్రస్తావించారు. వారిలాగే తానూ రాజకీయ కక్షసాధింపునకు గురైనట్లు ఆవేదన వ్యక్తం చేశారు. కాగా, విచారణ సందర్భంగా గోవా ప్రభుత్వం తరఫున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కీలక వాదనలు వినిపించారు. బాధితురాలు పలుమార్లు నిరాకరించినప్పటికీ తేజ్‌పాల్ వినలేదని, 'నో అంటే నో' అనే ప్రాథమిక సూత్రాన్నే ఆయన పట్టించుకోలేదని కోర్టుకు వివరించారు. నేర తీవ్రత దృష్ట్యా ఆయనకు గరిష్ఠ శిక్ష విధించాలని కోరారు. అయితే, తనకిప్పుడు 62 సంవత్సరాలని, తానూ బాధితుడినేనని నమ్ముతున్నానని కోర్టుకు తేజ్‌పాల్ విన్నవించారు. తనకు భార్య ఉందని, శిక్ష విషయంలో దయచేసి కనికరం చూపాలని కోరారు. విచారణ అనంతరం న్యాయస్థానం తన తీర్పులో కీలక వ్యాఖ్యలు చేసింది. తెహెల్కా ఎడిటర్-ఇన్-చీఫ్‌గా తేజ్‌పాల్ ఉన్న సమయంలో బాధితురాలు ఆయన కింద పని చేసిందని, వారి మధ్య అధికార అసమానత స్పష్టంగా ఉందని పేర్కొంది. ఆ వృత్తిపరమైన ఆధిపత్యాన్ని ఆయన దుర్వినియోగం చేశారని అభిప్రాయపడింది. ఈ సందర్భంగా బాధితురాలిపై జరిగిన అత్యాచారం నిజమేనని నిర్ధారించి తీర్పు వెలువరించింది. కాగా, గోవాలో 2013 నవంబర్ 7, 8 తేదీల్లో థింక్‌ఫెస్ట్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా హోటల్ లిఫ్ట్‌లో తేజ్‌పాల్ తనపై రెండు సార్లు అత్యాచారం చేశాడని పోలీసులకు బాధితురాలు ఫిర్యాదు చేసింది. ఈ ఘటన అప్పట్లో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. దాదాపు 13 ఏళ్ల తర్వాత కోర్టు అతనిని దోషిగా తేల్చింది.

# విద్య వ్యాపార వస్తువుగా మారింది

**ఎల్‌కెజికే లక్షల్లో ఫీజులు దండుకుంటున్నారు**

**నిరుద్యోగం, ఫీజుల దోపిడీ,ప్రభుత్వ వ్యవస్థల నిర్వీర్యంపై పోరు**

**క్యా బోల్తీ పబ్లిక్ పేరిట...దేశ వ్యాప్త పర్యటనలు**

**ప్రెజర్ గ్రూపుగా పనిచేసేందుకే నిర్ణయం**

**కాక్రోచ్ జనతా పార్టీవ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే**

**ముంబై,**

:కాక్రోచ్ జనతా పార్టీవ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే దేశవ్యాప్తంగా 'క్యా బోల్తీ పబ్లిక్' అంటే ప్రజలు ఏమంటున్నారు... పేరుతో కొత్త ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. నిరుద్యోగం, విద్యా సంస్కరణలు, సామాజిక న్యాయం వంటి అంశాలను ప్రజల వద్దకు తీసుకెళ్తామని ఆయన తెలిపారు. విద్యార్థి నిరసనలతో దేశం దృష్టి ఆకర్షించిన కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) కీలక ప్రకటన చేసింది. ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు 'క్యా బోల్తీ పబ్లిక్' పేరిట జాతీయస్థాయి ప్రచారం నిర్వహిస్తామని వెల్లడించింది. ప్రజల ఆందోళనలు, ఆకాంక్షలను అర్థం చేసుకోవడం, అభిప్రాయాలను తీసుకోవడమే ఈ కార్యక్రమం ఉద్దేశమని స్పష్టం చేసింది. సెప్టెంబర్ నుంచి దేశవ్యాప్తంగా పర్యటించి ప్రతి ఒక్కరితోనూ మమేకమవుతామని తెలిపారు. సీజేపీ ఒక రాజకీయ పార్టీగా మారకుండా ఒక ఒత్తిడి బృందంగానే కొనసాగుతుందని దీప్కే ప్రకటించారు. మహారాష్ట్రలో నిర్వహించిన పార్టీ ప్రధాన బృంద సమావేశం అనంతరం దీప్కే ఈ ప్రకటన చేశారు. ప్రస్తుతం ఎన్నికల్లో పోటీ చేయాలనే ఉద్దేశం లేదని, ప్రజల తరఫున ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకువచ్చే ప్రెషర్ గ్రూప్‌గా పనిచేయడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. దేశ యువత ఎదుర్కొంటున్న నిరుద్యోగ సమస్య, ప్రైవేట్ విద్యాసంస్థల అధిక ఫీజులు, ప్రభుత్వ పాఠశాలల నాణ్యత, ప్రభుత్వ వ్యవస్థలపై ప్రజల్లో తగ్గుతున్న విశ్వాసం వంటి అంశాలపై ఉద్యమాన్ని మరింత విస్తరించనున్నట్లు తెలిపారు. ఈ ప్రచారంలో విద్యార్థులు, యువత, సాధారణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ రోజు మన దేశంలో సంస్థాగత జవాబుదారీతనం ప్రమాదకర స్థితిలో ఉంది. ఇది మన ప్రజాస్వామ్యానికి ఒక ప్రమాదకర సంకేతం. గతంలో ఓటర్లు ప్రభుత్వాన్ని ఎన్నుకునేవారు. ఈ రోజు ఎవరు ఓటు వేయాలో ప్రభుత్వమే నిర్ణయిస్తోంది. ప్రజాస్వామ్యం ఇలా పనిచేయదు. మనం ఎన్నికల సంఘం జవాబుదారీతనాన్ని సరిదిద్దాలి. మనం ఇది చేసేంత వరకు దేశంలో ఎన్నికల అవకతవకలు కొనసాగుతాయి' అని దీప్కే పేర్కొన్నారు. నిరుద్యోగం దేశంలో ఒక ప్రధాన సమస్య అని, దీనిని దేశవ్యాప్త సమస్యగా పరిగణిస్తామని దీప్కే తెలిపారు. భారతీయ కుటుంబాలకు నాణ్యమైన విద్య రోజురోజుకూ భారంగా మారుతోందని, అందుకే ఆ అంశంపైనే తొలుత తాము దృష్టిసారిస్తామని సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే తెలిపారు. సెప్టెంబర్ నుంచి ప్రజల్లోకి వెళ్తామని మీడియా వేదికగా తెలియజేశారు. ఒకటో తరగతికే ఫీజులు రూ.లక్ష నుంచి రూ.రెండు లక్షల వరకు చెల్లించాల్సి వస్తోంది. కొన్ని పాఠశాలల్లో ఇంకా ఎక్కువే ఫీజులు ఉంటున్నాయి. మధ్యతరగతి కుటుంబాలు ఆ మొత్తాన్ని ఎలా భరిస్తాయి. ఈ ఖర్చుల వల్ల ప్రజలు అప్పులు చేయాల్సిన పరిస్థితి వస్తోంది. ఆ భారం తగ్గాలని మా పార్టీ కోరుకుంటోంది. తల్లిదండ్రులు పిల్లలకు ఉన్నత విద్య అందించాలనుకున్నప్పుడు దానిని వారు భారంగా భావించకూడదు. రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ చెప్పిన ప్రకారం.. విద్య ప్రాథమిక హక్కు. గత కొన్నేళ్లుగా అది ఒక వ్యాపారంగా మారిపోయిందని దీప్కే ఆందోళన వ్యక్తంచేశారు. తమ ప్రచారంలో పాల్గొనాలనుకునేవారు అధికారిక క్యూఆర్ కోడ్‌లను స్కాన్ చేయాలని సూచించారు. ఆ క్యూఆర్ కోడ్‌లను మీడియా సమావేశంలో ప్రదర్శించారు. సభ్యత్వం పూర్తిగా ఉచితమని చెప్పారు. మోసపూరిత చెల్లింపు అభ్యర్థనల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వ్యవస్థలు ప్రజలకు జవాబుదారీగా ఉండేలా... ఒత్తిడి తెచ్చే సంస్థగా సీజేపీ పనిచేస్తుందని అభిజీత్ దీప్కే పేర్కొన్నారు. రాజకీయ పార్టీల పరిస్థితి దారుణంగా ఉంది.

# జగన్ అరాచకాలతో జనం బెంబేలు

**పరామర్శల పేరుతో శాంతిభద్రతల సమస్య**

**గంజాయి, తాగుబోతు బ్యాచ్‌లతో వీరంగం**

**రెండున్నరేళ్లలో అనేక రకాలుగా అకృత్యాలు**

**ఇప్పటికే ముగ్గురు ప్రాణాలు కోల్పోయినా పాశ్చాత్తాపం ఏదీ**

**మీడియా సమావేశంలో మండిపడ్డ హోంమంత్రి అనిత**

**అమరావతి**

వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పారామర్శల పేరుతో రాష్ట్రంలో అరచాకం సృష్టిస్తున్నారని ఆంధ్రప్రదేశ్ హోం మంత్రి వంగలపూడి అనిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 2024 ఎన్నికల్లో ఓటమి తర్వాత నుంచి పరామర్శల పేరుతో జగన్ సృష్టించిన విధ్వంసాన్ని వివరిస్తూ మీడియాకు ఆమె ప్రజెంటేషన్ ఇచ్చారు. జగన్ పర్యటనల్లో సృష్టించిన అరాచకాల వీడియోలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ... తన రాజకీయం కోసం పేదలను గొడ్డలి పార్టీ అధ్యక్షుడు ఇబ్బంది పెడుతున్నారని ధ్వజమెత్తారు. రెండేళ్లలో జగన్ చేసిన పర్యటనలతో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారని వెల్లడించారు. పరామర్శల పేరుతో విధ్వంసం, అరాచకం సృష్టిస్తున్నారని ధ్వజమెత్తారు. జగన్ బూటకపు పరామర్శలు చేస్తూ ప్రజలను ఇబ్బందులు పెడుతున్నారని మండిపడ్డారు. మంచి, చెడు రెండింటిని ప్రజలు గమనిస్తారని తెలిపారు. ఈ రెండేళ్లలో రెండు వేర్వేరు నడవడిక ఉన్న నాయకులను ప్రజలు చూశారని చెప్పుకొచ్చారు. సీఎం చంద్రబాబు రోజుకు 18 గంటలు కష్టపడుతు న్నారని, సీఎం కృషితోనే పరిశ్రమలు, పెట్టుబడులు రాష్ట్రానికి వస్తున్నాయని వివరించారు. ఏపీ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కూడా మద్దతు ఇస్తోందని వెల్లడించారు. మరోవైపు గొడ్డలి పార్టీ అధ్యక్షుడు బయట అడుగు పెడితే విధ్వంసం, అరాచకం జరుగుతోందని ఆగ్రహించారు. ఆయన బయట అడుగుపెడితే మహిళలకు రక్షణ లేదని, సామాన్య ప్రజలు వ్యాపారాలు చేసుకోలేరని చెప్పుకొచ్చారు. పోలీసులను సైతం బెదిరించి బ్లాక్‌మెయిల్ చేస్తున్నారని ఆగ్రహించారు. ఏపీలో అభివృద్ధిని చూసి ఓర్వలేక ఏదో ఒక పరామర్శ పేరుతో ప్రజలను ఇబ్బందులు పెడుతున్నారని దుయ్యబట్టారు. భవిష్యత్తు మన బిడ్డలదని... మన చుట్టూ ఎలాంటి నాయకులు ఉన్నారో గమనించాలని అన్నారు. ప్రజాస్వామ్యంలో ధర్నాలు, నిరసనలు చేసే హక్కు ప్రతిపక్షానికి ఉందని చెప్పుకొచ్చారు. వైసీపీ నేతలు బాధ్యతాయుతమైన ప్రశ్నలు అడగాలని.. తాము సమాధానం చెబుతామని అన్నారు. ప్రజలకు ఉపయోగపడే ఏ ఒక్క పనినైనా ఆయన చేస్తున్నారా ప్రజలు ఆలోచించాలని పేర్కొన్నారు. దిశాబిల్లు ఉపసంహరణపై హోం మంత్రి అనిత మాట్లాడారు. జగన్ హయాంలో దిశా చట్టం లేకుండానే పోలీస్ స్టేషన్లు పెట్టారని, పోలీసులకు బాధ్యతలు ఇచ్చారని చెప్పుకొచ్చారు. పోలీసులకు ఫింగర్ ప్రింట్ అథంటికేషన్ ఎక్యూప్‌మెంట్ కూడా వైసీపీ హయాంలో ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. జగన్ పర్యటనలో ఎంతమంది వస్తారు, బారికేడ్లు ఎంత ఎత్తులో ఉండాలో పోలీసులే చెబుతారని అన్నారు. చట్టాలను గౌరవించేవారికి అవి వర్తిస్తాయని చెప్పారు. వారు నిబంధనలను ఎందుకు పాటించడం లేదని ప్రశ్నించారు. విధ్వంసం సృష్టించాలనే ఆయన బయటకు వస్తున్నారని మండిపడ్డారు. 2019కు ముందు ఒక్క ఛాన్స్ అని చెప్పి అరాచకం సృష్టించారని ఆగ్రహించా రు. శుక్రవారం వస్తే చాలు ఎవరిని జైల్లో పెడతారో తెలియని పరిస్థితి వైసీపీ హయాంలో ఉందని ఆరోపించారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గరి నుంచి తాము చేసిన అభివృద్ధి, సంక్షేమ పనుల గురించి చెప్పుకోవడానికి ఎన్ని పేజీలైనా సరిపోవని తెలిపారు. ఏపీలో జరుగుతున్న అభివృద్ధిని జగన్ చూడలేకపోతున్నారని దుయ్యబట్టారు. ఆయన ఎక్కడికి వచ్చినా విధ్వంసాలు, ఉద్రేకాలు సృష్టిస్తున్నారని ÷ర్ అయ్యారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని అనుసరించే తాము చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. జగన్ వెనుక ఉన్నది జన్‌జీలు కాదని.. గంజాయిలు అని ఎద్దేవా చేశారు. జగన్‌కు అర్హత మేరకే సెక్యూరిటీ కల్పించామని హోం మంత్రి అనిత స్పష్టం చేశారు. డీఎస్సీ విషయంలో ఎలాంటి అవకతవకలు జరగలేదని కోర్టులు చెప్పాయని ప్రస్తావించారు. వైసీపీ నేతలకు మంత్రి నారా లోకేశ్ అంటే భయమని విమర్శించారు. భస్మాసురుడికి అహం తలకెక్కినట్లే జగన్ ప్రవర్తన ఉందని ఎద్దేవా చేశారు. ఆయనకు ఒక్క అవకాశం ఇచ్చిన ప్రజల నాశనాన్ని కోరుకున్నారని ఆగ్రహించారు. భస్మాసురుడికి పట్టిన గతే గొడ్డలి పార్టీ అధ్యక్షుడికి పడుతుందని హోం మంత్రి అనిత సెటైర్లు గుప్పించారు. విజనరీ నాయకుడు చంద్రబాబు ఏపీని అభివృద్ధి చేస్తున్నారని ఉద్ఘాటించారు. ఆయన విధ్వంసం, అరాచకాలు సృష్టిస్తున్నారని ధ్వజమెత్తారు. మిర్చి రైతుల పరామర్శ పేరుతో గుంటూరు మిర్చియార్డుకు వెళ్లి రైతులను తన బౌన్సర్లతో కొట్టించారని ఆగ్రహించారు.

PRGI NO: TGTEL/25/A5314
అర్జున్ సమాచారం
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక
ఎడిటర్ : లింగం రాజయ్య
బ్యూరో చీఫ్ : గిరవెన రాకేష్

# సంపాదకీయం...

## సముద్ర మథనం భారత భవిష్యత్తుకు అమృతమా?

ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో శక్తివనరులే దేశాల అభివృద్ధికి ప్రధాన చోదకశక్తిగా మారాయి. చమురు, సహజవాయువు, అరుదైన ఖనిజాలు, సముద్ర గర్భంలోని విలువైన వనరులు ఇప్పుడు ప్రపంచ దేశాల మధ్య పోటీకి కేంద్రబిందువుగా నిలుస్తున్నాయి. ఒకప్పుడు 'సముద్ర మథనం' అనే పదం పురాణాల్లో మాత్రమే వినిపించేది. నేడు అదే పదం ఆధునిక ఆర్థిక వ్యవస్థలో కొత్త అర్థాన్ని సంతరించుకుంది. సముద్ర గర్భంలోని సంపదను వెలికితీసి దేశ ఆర్థికాభివృద్ధికి వినియోగించుకోవడమే నేటి 'సముద్ర మంథనం'. ఈ నేపథ్యంలో సముద్రంలో చమురు, సహజవాయువు అన్వేషణ, ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం సుమారు రూ. 84 వేల కోట్ల విలువైన 'డీప్‌వాటర్ ఎనర్జీ మిషన్'కు ఆమోదం తెలపడం అత్యంత ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ నిర్ణయం భారత ఇంధన భద్రతకు మాత్రమే కాకుండా, భవిష్యత్ ఆర్థిక స్వావలంబనకు కూడా కీలక అడుగుగా చెప్పవచ్చు. భారత్ ప్రస్తుతం ప్రపంచంలో మూడో అతిపెద్ద ఇంధన వినియోగ దేశం. కానీ వినియోగించే ముడి చమురులో దాదాపు 85 శాతం విదేశాలనుంచే దిగుమతి చేసుకుంటోంది. అంతర్జాతీయ మార్కెట్‌లో ధరలు పెరిగినా, యుద్ధాలు జరిగినా, సరఫరా వ్యవస్థ దెబ్బతిన్నా భారత ఆర్థిక వ్యవస్థపై ప్రత్యక్ష ప్రభావం పడుతోంది. విదేశీ మారకద్రవ్యం భారీగా ఖర్చవుతోంది. దిగుమతులపై అధిక ఆధారపడటం దేశ ఆర్థిక స్థిరత్వానికి సవాలుగా మారుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో దేశ సముద్ర జలాల్లోనే చమురు, సహజవాయువు నిల్వలను గుర్తించి ఉత్పత్తిని పెంచగలిగితే దిగుమతులపై ఆధారపడే పరిస్థితి క్రమంగా తగ్గుతుంది. దీనివల్ల విదేశీ మారక నిల్వలు ఆదా కావడంతోపాటు దేశఇంధన భద్రత మరింత బలపడుతుంది. భారతదేశానికి దాదాపు 7,500 కిలోమీటర్ల పొడవైన తీరప్రాంతం ఉంది. అరేబియా సముద్రం, బంగాళాఖాతం, హిందూ మహాసముద్ర పరిధిలో అపారమైన సహజ వనరులు ఉన్నాయని నిపుణులు చాలాకాలంగా చెబుతున్నారు. ఇప్పటికే ముంబై హై వంటి ప్రాంతాల్లో చమురు ఉత్పత్తి జరుగుతోంది. అయితే సముద్ర గర్భంలోని మరింత లోతైన ప్రాంతాల్లో ఉన్న నిల్వలను వెలికితీయడానికి అత్యాధునిక సాంకేతికత, భారీ పెట్టుబడులు అవసరం. అందుకే కేంద్ర ప్రభుత్వం ఈ రంగంలో పెట్టుబడులను ప్రోత్సహించే విధానాలను రూపొందిస్తోంది. ఈ కార్యక్రమం విజయవంతమైతే అనేక ప్రత్యక్ష, పరోక్ష ప్రయోజనాలు కలుగుతాయి. మొదటిగా దేశఇంధన ఉత్పత్తి పెరుగుతుంది. రెండవది, వేలాది మందికి ఉపాధి అవకాశాలు ఏర్పడతాయి. సముద్ర అన్వేషణ, డ్రిల్లింగ్, ఇంజినీరింగ్, నౌకాయానం, లాజిస్టిక్స్, పరిశోధన వంటి అనుబంధ రంగాల్లో నైపుణ్యం కలిగిన మానవ వనరులకు భారీ డిమాండ్ ఏర్పడుతుంది. మూడవది, దేశీయ పరిశ్రమలకు స్థిరమైన ఇంధన సరఫరా లభించడంవల్ల తయారీ రంగం మరింత వేగంగా అభివృద్ధి చెందే అవకాశం ఉంటుంది. ఇక వ్యూహాత్మకంగా కూడా ఈ నిర్ణయం ఎంతో ప్రాధాన్యమైంది. ప్రపంచంలో రష్యా- ఉక్రెయిన్ యుద్ధం, మధ్యప్రాచ్య ఉద్రిక్తతలు వంటి పరిణామాలు చమురు సరఫరా గొలుసులను తీవ్రంగా ప్రభావితం చేశాయి. ఇలాంటి పరిస్థితుల్లో స్వదేశీ ఉత్పత్తిని పెంచుకోవడం జాతీయ భద్రత కోణంలో కూడా అత్యంత అవసరం. శక్తి స్వావలంబన సాధించిన దేశాలే దీర్ఘకాలిక ఆర్థిక స్థిరత్వాన్ని కాపాడగలవని గత కొన్ని సంవత్సరాల అనుభవం స్పష్టం చేసింది. అయితే ఈ సముద్ర మథనం అంత సులభమైన ప్రక్రియ కాదు. లోతైన సముద్రంలో డ్రిల్లింగ్ చేయడం అత్యంత ఖరీదైన పని. సాంకేతికంగా క్లిష్టమైనది కూడా.

## వెంకటాపూర్‌లో నూతన విద్యుత్ రూపాంతరకం ఏర్పాటు.

**ఎనిమిదో వార్డులో విద్యుత్ సరఫరా మరింత మెరుగుదల.**

**అర్జున్ సమాచారం జులై 07 మంచిర్యాల జిల్లా.ప్రతినిధి:**

మందమర్రి: మండలంలోని వెంకటాపూర్ గ్రామం ఎనిమిదో వార్డులో నూతన విద్యుత్ రూపాంతరకాన్ని ఏర్పాటు చేశారు. గ్రామ సర్పంచ్ సేగ్యం వెంకటేష్ చొరవతో చేపట్టిన ఈ పనుల వల్ల వార్డులో విద్యుత్ సరఫరా మరింత మెరుగుపడనుంది. ఎన్నాళ్లుగానో ఎదురవుతున్న విద్యుత్ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రూపాంతరకాన్ని ఏర్పాటు చేయడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం



చేశారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలు తగ్గడంతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందనున్నాయని అభిప్రాయం వ్యక్తమైంది. ప్రజల అవసరాలను గుర్తించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న గ్రామ సర్పంచ్ సేగ్యం వెంకటేష్‌కు ఎనిమిదో వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## నర్వలో ఇంటింటికీ మొక్కల పంపిణీ.

**ప్రతి కుటుంబం ఒక మొక్కను సంరక్షించి పచ్చదనాన్ని పెంచాలి : సర్పంచ్ ఆగిడి స్రవంతి లింగన్న..**

**అర్జున్ సమాచారం జులై 07 మంచిర్యాల జిల్లా.ప్రతినిధి:**

జైపూర్: మండలంలోని నర్వ గ్రామ పంచాయతీలో పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా శుక్రవారం ఇంటింటికీ మొక్కల పంపిణీ చేపట్టారు. గ్రామ సర్పంచ్ ఆగిడి స్రవంతి లింగన్న, ఉప సర్పంచ్ రామగిరి వెంకటేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఆగిడి స్రవంతి లింగన్న మాట్లాడుతూ ప్రతి కుటుంబం తప్పనిసరిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. ప్రకృతి పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, పచ్చదనమే గ్రామాభివృద్ధికి పునాది అని అన్నారు. గ్రామాన్ని పరిశుభ్రంగా, పచ్చదనంతో నింపిన ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. మొక్కలను నాటి సంరక్షించడం ద్వారా భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు ఉత్సాహంగా పాల్గొని మొక్కలను స్వీకరించారు.



## మధ్యాహ్న భోజన నిర్వహణ స్వచ్ఛంద సంస్థలకు అప్పగించొద్దు!

ఎమ్మెల్యే నివాసం ఎదుట మధ్యాహ్న




**భోజన కార్మికుల ఆందోళన!**


**ప్రభుత్వ హామీ మేరకు నెలకు రూ.10 వేల వేతనం అమలు చేయాలి : దుంపల రంజిత్ కుమార్**

**అర్జున్ సమాచారం జులై 07 మంచిర్యాల జిల్లా.ప్రతినిధి:**

మంచిర్యాల, ఆగస్టు 7: తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలో ఆందోళన చేపట్టారు. లక్ష్మి టాకీస్ కూడలి నుంచి మంచిర్యాల శాసనసభ సభ్యుని నివాసం వరకు ర్యాలీ నిర్వహించి నినాదాలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు గత పదిహేను, ఇరవై సంవత్సరాలుగా మధ్యాహ్న భోజన కార్మికులే నాణ్యమైన భోజనం అందిస్తున్నారని తెలిపారు. ఎన్నికల సమయంలో నెలకు పది వేల రూపాయల వేతనం చెల్లిస్తామని రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిందని, ఆ హామీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన నిర్వహణను స్వచ్ఛంద సంస్థలకు అప్పగించే నిర్ణయం వేలాది కార్మిక కుటుంబాల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్లుగా సేవలందిస్తున్న కార్మికులకు అన్యాయం జరిగే పరిస్థితి తలెత్తిందన్నారు. ప్రజా సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకున్న ప్రభుత్వం కార్మికుల ఉపాధికి భరోసా కల్పించాలని కోరారు.

అర్జున్ సమాచారం
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక

# ఆట



## ఐదేళ్ల ప్రయాణం చిరస్మరణీయం..

టీమిండియా ఫీల్డింగ్ కోచ్ బాధ్యతల నుంచి తప్పుకున్న టీ దిలీప్ తీవ్ర భావోద్వేగానికి లోనయ్యాడు. టీమిండియా ఫీల్డింగ్ కోచ్‌గా తన ప్రయాణం ముగిసిందని, ఈ ఐదేళ్లు తన జీవితంలో మధుర జ్ఞాపకంగా మిగిలిపోతాయని పేర్కొన్నాడు.హైదరాబాద్‌కు చెందిన టీ దిలీప్ 2021లో టీమిండియా ఫీల్డింగ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టాడు. తన హయాంలో జట్టులో అద్భుతమైన మార్పు తీసుకొచ్చాడు. ముఖ్యంగా డ్రెస్సింగ్ రూమ్‌లో బెస్ట్ ఫీల్డర్ అవార్డ్‌ను ప్రవేశపెట్టి ఆటగాళ్లలో పోటీతత్వాన్ని పెంచాడు. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 తర్వాత టీమిండియా ఫీల్డింగ్ ప్రమాణాలు పడిపోయాయి.ముఖ్యంగా ఇంగ్లండ్, ఐర్లాండ్ పర్యటనల్లో భారత జట్టు ఘోర పరాజయాలను చవిచూడటంతో టీ దిలీప్ కాంట్రాక్ట్‌ను బీసీసీఐ పొడిగించలేదు. దాంతో అతని స్థానంలో శుభదీప్ ఘోష్ నూతన ఫీల్డింగ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ నేపథ్యంలోనే దిలీప్ తన ఇన్‌స్టాగ్రామ్ వేదికగా సుదీర్ఘ పోస్ట్‌ను పంచుకున్నాడు. తనకు సహకరించిన కెప్టెన్లు, కోచ్‌లు, ఆటగాళ్లతో పాటు బీసీసీఐ కృతజ్ఞతలు తెలిపాడు.'ఈ ఐదేళ్ల ప్రయాణం గురించి చెప్పడానికి మాటలు సరిపోవు. టీమిండియా సపోర్ట్ స్టాఫ్‌లో చేరే ముందే.. నా సర్వస్వం ఇవ్వాలని భావించాను. తొలి రోజు నుంచి అదే లక్ష్యంతో పనిచేశాను. ఫీల్డింగ్ కోచ్‌గా జట్టుతో ప్రయాణం చేయడం పట్ల నేను కృతజ్ఞుడినై ఉంటాను. ఫీల్డింగ్ మెడల్ అనేది మా మనసులో చిరస్థాయిగా నిలిచిపోతుంది. ఈ మెడల్ ప్రదానం ద్వారా డ్రెస్సింగ్ రూమ్‌లో ఒక ఆహ్లాదకర వాతావరణం సృష్టించాం. ఫీల్డింగ్ కోచ్‌గా ఈ జ్ఞాపకాలు నా మదిలో ఎప్పటికి నిలిచిపోతాయి. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2024, 2026, ఛాంపియన్స్ ట్రోఫీ 2025, ఆసియా కప్ 2023, 2025 ట్రోఫీలు గెలిచిన భారత జట్టులో నేను భాగమే. ఐసీసీ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2023, వన్డే ప్రపంచకప్ 2023 ఫైనల్ చేరిన జట్టులో కూడా ఉన్నాను. ఈ ప్రయాణం నాకెన్నో చిరస్మరణీయమైన జ్ఞపకాలను ఇచ్చింది. నాకు ఈ అవకాశం ఇచ్చిన బీసీసీఐకి ప్రత్యేక ధన్యవాదాలు.నాపై నమ్మకం ఉంచి కొనసాగించిన రాహుల్ ద్రవిడ్, గౌతమ్ గంభీర్‌కు కృతజ్ఞతలు. ఈ ఇద్దరితో కలిసి పనిచేయడం గొప్ప అనుభవం. రోహిత్ శర్మ, సూర్యకుమార్ యాదవ్, విరాట్ కోహ్లీ, హార్దిక్ పాండ్యా, శుభ్‌మన్ గిల్, శ్రేయస్ అయ్యర్.. కెప్టెన్లుగా ఉన్న సమయంలో భారత క్రికెట్‌కు నా వంతు సేవ చేయడాన్ని గొప్పగా భావిస్తున్నా. ఈ ప్రయాణంలో నాతో ఉన్న ప్రతీ ఆటగాడు, కోచ్, సహాయక సిబ్బందిలోని ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు. ఇప్పుడిక ఈ అధ్యాయం ముగిసిపోయింది. నా ప్రయాణం మాత్రం కొనసాగుతోంది.'అని టీ దిలీప్ ఏమోషనల్‌గా రాసుకొచ్చాడు.

## అత్యంత ఖరీదైన ప్లేయర్‌గా బెన్ స్టోక్స్

న్యూజిలాండ్‌తో జరిగిన సిరీస్ ఓటమి అనంతరం ఇంటర్నేషనల్ క్రికెట్?కు వీడ్కోలు పలికిన ఇంగ్లాండ్ మాజీ టెస్టు కెప్టెన్, స్టార్ ఆల్‌రౌండర్ బెన్ స్టోక్స్ సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టబోతున్నారు. జూన్ 2026లో ఇంటర్నేషనల్ క్రికెట్ నుంచి తప్పుకున్న 35 ఏళ్ల ఈ లెజెండ్ ప్లేయర్, క్రికెట్‌కు పూర్తిగా దూరం కావడం లేదని స్పష్టం చేశారు. ప్రపంచవ్యాప్తంగా జరిగే వివిధ లీగ్‌లు, ఫ్రాంచైజీ టోర్నమెంట్లలో కొనసాగాలని నిశ్చయించుకున్నారు. రిటైర్మెంట్ ప్రకటించగానే నేరుగా కోచింగ్ లేదా కామెంట్రీ వైపు వెళ్లకుండా, యాక్టివ్ ప్లేయర్‌గానే మైదానంలో అడుగుపెట్టాలని ఆయన నిర్ణయించుకోవడం అభిమానుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది.ఆస్ట్రేలియాకు చెందిన ప్రముఖ టీ20 లీగ్ బిగ్ బాష్ లీగ్లో ఆడేందుకు బెన్ స్టోక్స్ విపరీతమైన ఆసక్తి చూపిస్తున్నారు. కోడ్ స్పోర్ట్స్ నివేదిక ప్రకారం.. అనేక బీబీఎల్ ఫ్రాంచైజీలు ఈ స్టార్ ఆల్‌రౌండర్‌ను తమ జట్టులోకి తీసుకునేందుకు తీవ్రంగా పోటీపడుతున్నాయి. ఇందులో 2026/27 సీజన్ కోసం బెన్ స్టోక్స్‌ను సైన్ చేసే రేసులో సిడ్నీ సిక్సర్స్ అందరికంటే ముందుంది. ఇంగ్లాండ్ మాజీ వైట్-బాల్ కోచ్ మాథ్యూ మోట్ ప్రస్తుతం సిడ్నీ సిక్సర్స్ జట్టుతో ఉండటం వారికొక పెద్ద అడ్వాంటేజ్‌గా మారింది. వీరిద్దరి కాంబినేషన్‌లోనే ఇంగ్లాండ్ జట్టు ఆస్ట్రేలియాలో 2022 టి20 ప్రపంచ కప్‌ను గెలుచుకుంది. ఆనాడు మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్‌లో పాకిస్థాన్‌తో జరిగిన ఫైనల్లో స్టోక్స్ నాటౌట్‌గా 52 రన్స్ చేసి మ్యాచ్ విన్నర్‌గా నిలిచారు. బెన్ స్టోక్స్‌కు బిగ్ బాష్ లీగ్ కొత్తేమీ కాదు. ఆయన గతంలో 2014/15 సీజన్‌లో మెల్‌బోర్న్ రెనెగేడ్స్ తరఫున ఆడి తన సత్తా చాటారు. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో సిడ్నీ సిక్సర్స్‌తో పాటు హోబార్ట్ హరికేన్స్ కూడా స్టోక్స్‌ను దక్కించుకోవాలని ఆరాటపడుతోంది. క్రికెట్ టాస్మానియా మేనేజ్‌మెంట్ ఇప్పటికే ఈ ఇంగ్లాండ్ ఆల్‌రౌండర్‌ను తమ జట్టు వైపు తిప్పుకోవడానికి ప్రయత్నాలు మొదలుపెట్టింది. ప్రస్తుతం స్టోక్స్ తన హోమ్ కౌంటీ అయిన డర్హామ్ జట్టు తరఫున కౌంటీ ఛాంపియన్‌షిప్‌లో రాణిస్తున్నారు. ఈ భారీ డీల్ విలువ దాదాపు 600,000 ఆస్ట్రేలియన్ డాలర్లు ఉండవచ్చని సమాచారం. రాబోయే బీబీఎల్ సీజన్లలో కనీసం కొన్ని మ్యాచ్‌లకైనా స్టోక్స్ ఆడేలా ఒప్పందం కుదుర్చుకోవాలని క్రికెట్ ఆస్ట్రేలియా భావిస్తోంది. ఈ డీల్ గనుక పూర్తయితే, బిగ్ బాష్ లీగ్ చరిత్రలోనే అత్యంత భారీ ధర పొందిన విదేశీ క్రికెటర్‌గా బెన్ స్టోక్స్ ఆల్-టైమ్ రికార్డు సృష్టిస్తారు.





Printed, Published and Owned by LINGAM RAJAIAH, and Printed at Vijaya Lakshmi Printing Press , H.No.12-180, Gouthaminagar,Mancheria, Mancherial Telangana-504208, and Published at H.No.12-180, Gouthaminagar,Mancheria,Mancherial Telangana-504208. Editor: LINGAM RAJAIAH. PRGI. No. TGTEL/25/A5314, lingamrajaiahmncl@gmail.com,8121319896.

# వందేమాతరం గీతానికి 'జాతీయ గీతం' హోదా.. చట్టానికి రాష్ట్రపతి ఆమోదముద్ర

భారత స్వాతంత్ర్య పోరాటంలో కోట్లాది మందిలో దేశభక్తి రగిలించిన అమర గీతం వందేమాతరంకు అత్యున్నత గౌరవం దక్కింది. వందేమాతరం గీతానికి జాతీయ అధికారిక హోదాను కల్పిస్తూ రూపొందించిన నూతన చట్టానికి భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదముద్ర వేశారు.రాష్ట్రపతి అంగీకారంతో ఈ బిల్లు చట్టరూపం దాల్చింది.ఇకపై వందేమాతరం గీతాన్ని ఎవరైనా అడ్డుకున్నా, బహిరంగంగా అవమానించినా లేదా హేళన చేసినా దాన్ని చట్టరీత్యా తీవ్రమైన నేరంగా పరిగణించనున్నారు.పాఠశాలలు, ప్రభుత్వ కార్యక్రమాలు, బహిరంగ సభల్లో వందేమాతరం గీతాలాపన జరుగుతున్న సమయంలో గేయానికి విఘాతం కలిగించినా, అసౌకర్యం కలిగించినా చట్టప్రకారం తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. 'జన గణ మన' మాదిరిగానే వందేమాతరం ఆలాపన సమయంలో ప్రదర్శించాల్సిన ప్రాథమిక క్రమశిక్షణ, గౌరవ నియామకాలు ఈ చట్టం ద్వారా అమలులోకి రానున్నాయి. దేశ చారిత్రక ప్రాధాన్యతను, జాతీయ భావాన్ని మరింత బలోపేతం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ చట్టానికి దేశ ప్రథమ పౌరరాలు, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం లభించడం పట్ల దేశప్రజలకు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఫీజుల కోసం ఫైట్..

ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిల తక్షణ విడుదల, జీవో నెం.9 రద్దు కోసం విద్యార్థులు ఆందోళన బాట పట్టారు.ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని సుమారు 14 లక్షల మంది కళాశాల విద్యార్థులకు సంబంధించిన రూ.8 వేల కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయి లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఇవాళ హైదరాబాద్ కలెక్టరేట్ ను వేలాది మంది విద్యార్థులు ముట్టడించారు. రాష్ట్ర బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసనలో వందలాది మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఫీజు రీయిం బర్స్మెంట్ పథకాన్ని బలహీనపరిచే ప్రయ త్నాలను ప్రభుత్వం విరమించుకోవాలని, విద్యార్థులపై అదనపు భారాలు మోపే జీవో నెం.9ను వెంటనే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## సికింద్రాబాద్ బోనాల చెక్కుల పంపిణీలో రసాభాస

సికింద్రాబాద్ బోనాల చెక్కులపంపిణీలో రసాభాస జరిగింది. బీఆర్ఎస్ నాయకులు,కాంగ్రెస్ నాయకుల మధ్య ప్రోటోకాల్ గొడవ రేగింది.ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ రాకుండానే చెక్కులనుపంచడంపై బీఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే లేకుండా ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ చెక్కులు పంపిణీ చేయడం ఏంటని బీఆర్ఎస్ నాయకులు ప్రశ్నించారు. సీఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు.ఓడిపోయిన వాళ్ళు స్టేజిపై ఎలా ఉంటారని అన్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఒకరినొకరు ఒకరినొకరు నెట్టుకున్నారు.ఇరువర్గాలను అడ్డుకున్న పోలీసులు ఆందోళనచేస్తున్నవారిని బయటకు పంపించారు. కొద్దిసేపు సమావేశంలో గందరగోళ పరిస్థితి నెలకొంది. ఎమ్మెల్యే పద్మారావు వచ్చిన తరవాత బల్మూరి వెంకట్ ఆయనను ఆహ్వానించారు. తరవాత ఆయన చేత సైతం చెక్కులు పంపిణీ జరిగింది. దీంతో కార్యకర్తలు ఆందోళన విరమించారు.

## మూసీ తరంగాలు-- సింహవాహిని శతకం ఆవిష్కరణ

మూసీ నది ప్రాశస్త్యంతో పాటు ఆషాఢ బోనాల ఉత్సవాల వైభవాన్ని ప్రతిబింబిస్తూ ప్రముఖ జర్నలిస్టు, కవి వరకాల యాదగిరి రచించిన మూసీ తరంగాలు సింహవాహిని శతకం పద్య సంకలనాన్ని రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ ముకుందరెడ్డి, మూసీ పునర్జీవన సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఈ. వెంకట నరసింహారెడ్డి ఆవిష్కరించారు.శుక్రవారం మాసబ్ ట్యాంక్ లోని మూసీ పునర్జీవన సంస్థ కార్యాలయంలో జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఈ పుస్తకాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఈ. వెంకట నరసింహారెడ్డి, గోల్కొండ జగదాంబిక ఆలయం నుంచి ప్రారంభమై బల్కంపేట ఎల్లమ్మ, సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి, లాల్దర్వాజా మహంకాళి ఆలయాల వరకు నెలరోజుల పాటు కొనసాగే బోనాల ఉత్సవాల వైభవాన్ని రచయిత అద్భుతంగా ఆవిష్కరించారని కొనియాడారు.హైదరాబాద్ నగరంలోని మహంకాళి ఆలయాల విశిష్టతతో పాటు ఒకప్పుడు నగర జీవనాడిగా ఉన్న మూసీ నది ప్రవాహాన్ని సాహిత్య రూపంలో చిత్రీకరించడం విశేషమన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మూసీ నది పునరుజ్జీవన కార్యక్రమాల ప్రాధాన్యతను పద్యాల రూపంలో ఆకట్టుకునేలా వివరించారని తెలిపారు.సమాచార శాఖ ప్రత్యేక కమిషనర్ ముకుందరెడ్డి మాట్లాడుతూ, సీనియర్ జర్నలిస్టు వరకాల యాదగిరి వార్తలు, వ్యాసాలతో పాటు పద్య సాహిత్యంలోనూ తన ప్రతిభను చాటుకోవడం అభినందనీయ మన్నారు. హైదరాబాద్ చారిత్రక సంస్కృతి, సంప్రదాయ బోనాల వైభవం, మూసీ నది అభివృద్ధి ప్రాధాన్యతను ఈ గ్రంథంలో సమగ్రంగా ఆవిష్కరించారని పేర్కొన్నారు. జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, హైదరాబాద్ నగర వారసత్వం, సంస్కృతిపై రచయిత పొందుపరిచిన చారిత్రక అంశాలు నేటి తరానికి విజ్ఞానదాయకంగా ఉంటాయని అన్నారు. సంప్రదాయ తెలుగు పద్య సాహిత్యాన్ని ఇష్టపడే పాఠకులను ఈ శతకం విశేషంగా



ఆకట్టుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.రచయిత వరకాల యాదగిరి మాట్లాడుతూ, నాలుగున్నర దశాబ్దాలుగా మూసీ నది, హైదరాబాద్ చరిత్ర, సంస్కృతిపై చేసిన అధ్యయనం, అనుభవంతో ఈ పద్య సంకలనాన్ని రూపొందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మూసీ పునర్జీవన సంస్థ డైరెక్టర్ విష్ణువర్ధన్ రావు, భాస్కరరావు తదితరులు పాల్గొని రచయిత వరకాల యాదగిరిని అభినందించారు.

# చేనేత కార్మికుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం అండ:మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

చేనేత కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తోందని, రైతన్నకు ఎలా అండగా నిలుస్తుందో అదే విధంగా నేతన్నకు కూడా భరోసాగా నిలుస్తోందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత ఆ జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ నెక్లెస్ రోడ్డులోని పీపుల్స్ ప్లాజాలో నిర్వహించిన రాష్ట్రస్థాయి వేడుకల్లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ చేనేత పురస్కార గ్రహీతలను ఘనంగా సత్కరించి అభినందించారు. చేనేత రంగ అభివృద్ధికి వారు అందిస్తున్న సేవలు భావితరాలకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు.అనంతరం పీపుల్స్ ప్లాజాలో ఏర్పాటు చేసిన 100కు పైగా చేనేత స్టాల్స్‌ను మంత్రి ప్రారంభించి పరిశీలించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల చేనేత కళాకారులు తయారు చేసిన సంప్రదాయ, ఆధునిక డిజైన్లతో కూడిన వస్త్రాలను పరిశీలించి కళాకారులను అభినందించారు. ఆగస్టు 7 నుంచి 16 వరకు కొనసాగే ఈ ప్రదర్శనను ప్రజలు పెద్ద సంఖ్యలో సందర్శించి చేనేత ఉత్పత్తులను కొనుగోలు చేయడం ద్వారా నేతన్నలను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చేనేత అనేది కేవలం ఉపాధి మార్గం మాత్రమే కాకుండా భారతీయ సంస్కృతి, సంప్రదాయం, వారసత్వానికి ప్రతీక అని పేర్కొన్నారు.అంతరించిపోతున్న సంప్రదాయ చేనేత కళలకు పునర్వైభవం తీసుకురావడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు.తెలంగాణ చేనేత ఉత్పత్తులు దేశ, విదేశాల్లో ప్రత్యేక గుర్తింపు పొందాయని మంత్రి తెలిపారు. గద్వాల చీరలు, పోచంపల్లి ఇక్కత్, నారాయణపేట వస్త్రాలు, సిద్దిపేట గొల్లభామ చీరలు, వరంగల్ దర్రీస్, కరీంనగర్ బెడ్‌షీట్లు వంటి ఉత్పత్తులు రాష్ట్రానికి అంతర్జాతీయ గుర్తింపు తీసుకొచ్చాయని చెప్పారు. సంప్రదాయాన్ని ఆధునిక మార్కెట్ అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దుతూ చేనేత రంగాన్ని మరింత



బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.చేనేత రంగంలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్న మంత్రి, చేనేత కార్మికుల జియో ట్యాగింగ్‌లో రాష్ట్రం అగ్రస్థానంలో ఉందన్నారు. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ ద్వారా యువతకు ఆధునిక నైపుణ్య శిక్షణ అందిస్తున్నామని, అక్కడ శిక్షణ పొందిన వగ్గు శ్రీరామ్ రూపొందించిన ఎర్గోనామిక్ బ్యాక్ సపోర్ట్ సిస్టమ్ జాతీయ స్థాయిలో తొలి బహుమతి సాధించడం తెలంగాణ ప్రతిభకు నిదర్శనమని పేర్కొన్నారు.చేనేత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి వివరిస్తూ, నేతన్న పొదుపు పథకం, నేతన్నకు భద్రత పథకం ద్వారా మరణించిన చేనేత కార్మికుడి కుటుంబానికి రూ.5 లక్షల బీమా సాయం అందిస్తున్నామని తెలిపారు. చేనేత రుణమాఫీ కోసం రూ.49.27 కోట్లు విడుదల చేశామని, నేతన్న భరోసా పథకం కింద చేనేత కార్మికులకు సంవత్సరానికి రూ.18 వేల చొప్పున, అనుబంధ కార్మికులకు రూ.6 వేల చొప్పున ఆర్థిక సాయం అందించేందుకు రూ.15 కోట్లు విడుదల చేసినట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క), జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సబ్యసాచి ఘోష్, హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్ కార్పొరేషన్ చైర్మన్ దూడం వెంకట్ రమణ, టెస్కో అధికారులు, చేనేత రంగ ప్రముఖులు, అవార్డు గ్రహీతలు, చేనేత సహకార సంఘాల ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో చేనేత కార్మికులు పాల్గొన్నారు.

## తెలంగాణ శాసనసభను సందర్శించిన ఒడిశా స్టాండింగ్ కమిటీ




స్టడీ టూర్‌లో భాగంగా ఒడిశా అసెంబ్లీ శాఖల సంబంధిత స్టాండింగ్ కమిటీ సభ్యులు శుక్రవారం తెలంగాణ రాష్ట్ర శాసనమండలి, శాసనసభను సందర్శించారు.ఒడిశా స్టాండింగ్ కమిటీ చైర్మన్ సుధీర్ రంజన్ పథజోషి నేతృత్వంలో వచ్చిన ప్రతినిధి బృందానికి శాసనమండలి సమావేశ మందిరంలో తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ ఘన స్వాగతం పలికారు. సభ్యులను శాలువాలతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు.ఈ సందర్భంగా కౌన్సిల్ సెక్రటరీ డాక్టర్ వి. నరసింహాచార్యులు, అసెంబ్లీ సెక్రటరీ రేండ్ల తిరుపతి, శాసనసభ, శాసనమండలి అధికారులు కూడా పాల్గొన్నారు.అనంతరం తెలంగాణ, ఒడిశా రాష్ట్రాల శాసనసభల్లో ఏర్పాటు చేసిన వివిధ కమిటీల నిర్మాణం, వాటి విధులు, పనితీరు, శాసన ప్రక్రియలో వాటి పాత్రపై రెండు రాష్ట్రాల ప్రతినిధుల మధ్య విస్తృతంగా చర్చ జరిగింది.

## యూపీఐ వినియోగదారులకు ఛార్జీలు లేవు: నిర్మలా సీతారామన్




యూపీఐ (యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్) డిజిటల్ లావాదేవీలపై సాధారణ వినియోగదారులకు ఛార్జీలు విధించనున్నారనే వార్తలపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టత ఇచ్చారు. పార్లమెంట్ ఆమోదించిన కొత్త చట్ట సవరణల వల్ల సాధారణ వినియోగదారులు లేదా కొనుగోలుదారులపై ఎలాంటి అదనపు రుసుము ఉండదని ఆమె తెలిపారు. టాక్సేషన్ అండ్ అదర్ లాస్ బిల్లు--2026' ద్వారా 'పేమెంట్ అండ్ సెటిల్మెంట్ సిస్టమ్స్ యాక్ట్--2007'లోని సెక్షన్ 10ఏకు సవరణలు ప్రతిపాదించినప్పటికీ, వాటి వల్ల యూపీఐ సేవలు వినియోగించే ప్రజలపై ఎలాంటి భారం పడదని మంత్రి పేర్కొన్నారు. 2020 నుంచి అమల్లో ఉన్న జీరో మర్చంట్ డిస్కౌంట్ రేట్ (జీరో-ఎండీఆర్) విధానానికి సంబంధించిన నిబంధనల్లో మార్పులు ప్రతిపాదించినట్లు వివరించారు.భవిష్యత్తులో ఎలాంటి రుసుము విధించినా అది డిజిటల్ చెల్లింపులు స్వీకరించే వ్యాపారులకే వర్తిస్తుందని, సాధారణ వినియోగదారులపై ఎట్టి పరిస్థితుల్లోనూ వర్తించదని నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు.ఈ సవరణల ద్వారా లభించే ఆదాయం డిజిటల్ చెల్లింపుల వ్యవస్థను నిర్వహించే బ్యాంకులు, పేమెంట్ సర్వీస్ ప్రొవైడర్లు తమ మౌలిక సదుపాయాలు, భద్రతా వ్యవస్థలు, సాంకేతికతను మరింత ఆధునీకరించేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు.యూపీఐ ఛార్జీలకు సంబంధించిన తుది విధానాన్ని నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) నేతృత్వంలోని కమిటీ త్వరలో ప్రకటించనున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు.

## హైకోర్టు విచారణకు హాజరైన సందీప్ కుమార్ సుల్తానియా



ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియాను పోలీసులు హైకోర్టులో హాజరు పరిచారు. కంటోన్మెంట్ బోర్డు నిధుల వ్యవహారంలో సందీప్ సుల్తానియాను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరచాలని పోలీసులను ఆదేశించిన హైకోర్టు ఆదేశించింది. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం సందీప్ సుల్తానియాను పోలీసులు న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచారు. కాగా, కంటోన్మెంట్ బోర్డుకు కొన్ని నిధులు విడుదల చేశామని, మిగతా నిధులు పలు విడతల్లో విడుదల చేస్తామని సుల్తానియా కోర్టుకు తెలిపారు. ప్రభుత్వం చేస్తున్న తప్పుల వల్ల అధికారులు కోర్టు ధిక్కరణ కేసులు ఎదుర్కోవాల్సి వస్తుందని హైకోర్టు వ్యాఖ్యానించింది.

## కలెక్టరేట్‌లో ఘనంగా బోనాల వేడుకలు

తెలంగాణ రాష్ట్ర పండుగైన బోనాల ఉత్సవాలను మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లో శుక్రవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.కలెక్టరేట్‌లోని భువనేశ్వరీ మాత ఆలయంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, విజయేందర్ రెడ్డి ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పోతరాజుల నృత్యాలు, డప్పు వాయిద్యాల నడుమ అధికారులు, ఉద్యోగులు బోనాలను కార్యాలయం నుంచి ఆలయం వరకు ఊరేగింపుగా తీసుకువెళ్లారు.మహిళా సిబ్బంది భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాలను సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.



## ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి పెట్టాలి: కలెక్టర్ సి. నారాయణరెడ్డి

):


ఈ నెల 15వ తేదీ తర్వాత వర్షాలు తగ్గుముఖం పట్టే అవకాశం ఉన్నందున రైతులు వరి సాగుపై పూర్తిగా ఆధారపడకుండా ప్రత్యామ్నాయ పంటలు, కూరగాయల సాగుపై దృష్టి సారించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి, ఐఏఎస్ సూచించారు.ప్రస్తుత వాతావరణ అంచనాలు, నీటి లభ్యత, జలాశయాల పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని రైతులు ముందస్తు ప్రణాళికతో సాగు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. అధిక నీటి అవసరం ఉండే వరికి బదులుగా తక్కువ నీటితో సాగు చేయగల కంది, పెసర, మినుము, జొన్న, సజ్జ, మొక్కజొన్న, నువ్వులు వంటి పంటలను స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ఎంపిక చేసుకోవాలని సూచించారు.వ్యవసాయ శాఖ అధికారులు ప్రతి గ్రామంలో రైతులకు అవసరమైన సాంకేతిక సూచనలు అందించి, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపికపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. రైతులు కూడా వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేపట్టాలని సూచించారు.అనిశ్చిత వర్షపాతం నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా పంట నష్టాలను గణనీయంగా తగ్గించుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. వాతావరణ హెచ్చరికలు, వ్యవసాయ శాఖ సూచనలను నిరంతరం అనుసరిస్తూ సాగుకు సంబంధించిన నిర్ణయాలు తీసుకోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.సెప్టెంబర్ నెలలో కూడా సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నందున రైతులు పంటల ఎంపికలో అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగిస్తూ తక్కువ నీటి అవసరం ఉండే ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయడంతో పాటు వ్యవసాయ శాఖ అధికారుల సాంకేతిక సూచనలను పాటిస్తే పంట నష్టాలను గణనీయంగా తగ్గించుకోవచ్చని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి పేర్కొన్నారు.



# కౌటాల మండల మాలి సంఘం నూతన కమిటీ ఎన్నిక:

కౌటాల(కుమురం భీమ్ ఆసిఫాబాద్), ఆగస్టు 7:

కౌటాల మండల మాలి సంఘం నూతన కమిటీని రాష్ట్ర, జిల్లా నాయకత్వం ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడిగా ఆదే శ్రీనివాస్ ఎన్నిక కాగా, మండల యువజన అధ్యక్షుడిగా మోర్లె పాండురంగ్, మహిళా అధ్యక్షురాలిగా మోర్లె పద్మ ఎన్నికయ్యారు. అలాగే సంఘానికి సంబంధించిన పూర్తి మండల కమిటీని కూడా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ, మాలి సంఘం ఐక్యతను మరింత బలోపేతం చేయడంతో పాటు, ఎస్టీ సాధన లక్ష్యంగా అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు. సంఘ సభ్యుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, అభివృద్ధి కోసం సమిష్టిగా పనిచేస్తామని పేర్కొన్నారు. నూతన కమిటీ ఎన్నిక సందర్భంగా రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి సంఘ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండలంలోని మాలి సంఘ సభ్యులు, నాయకులు, యువజన ప్రతినిధులు, మహిళా సభ్యులు పాల్గొని నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేశారు.



## హర్ ఘర్ తిరంగా -- తిరంగా యాత్రలో భాగంగా మాజీ సైనికుడు దూరిశెట్టి కిరణ్ కుమార్ ను సన్మానించిన బీజేపీ జగిత్యాల నియోజకవర్గ ఇన్‌చార్జ్ డా. బోగ శ్రావణి




జగిత్యాల ప్రతినిధి ::అర్జున్ సమాచారం ఆగస్టు 7::

భారతదేశ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకత్వం పిలుపు మేరకు నిర్వహిస్తున్న "హర్ ఘర్ తిరంగా -- తిరంగా యాత్ర" కార్యక్రమంలో భాగంగా, భారత త్రివిధ దళాల్లో సేవలందించి పదవీ విరమణ పొందిన మాజీ సైనికుడు దూరిశెట్టి కిరణ్ కుమార్ ను బీజేపీ జగిత్యాల నియోజకవర్గ ఇన్‌చార్జ్ డా. బోగ శ్రావణి వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా డా. బోగ శ్రావణి మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం, సార్వభౌమత్వాన్ని కాపాడేందుకు భారత సైనికులు చేస్తున్న త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు. జగిత్యాల పట్టణానికి చెందిన దూరిశెట్టి కిరణ్ కుమార్ భారత త్రివిధ దళాల్లో సుమారు 19 సంవత్సరాల పాటు విశిష్ట సేవలందించారని పేర్కొన్నారు. కార్గిల్ యుద్ధ సమయంలో దేశ రక్షణ కోసం ధైర్యంగా పోరాడుతూ తీవ్రంగా గాయపడి, తన ఎడమ కన్నును కోల్పోయినా కూడా దేశ సేవ పట్ల అంకితభావంతో విధులు నిర్వర్తించడం ప్రతి భారతీయుడికి ఆదర్శప్రాయమని కొనియాడారు. ఇటువంటి వీర జవాన్ల సేవలను సమాజం ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని, వారి త్యాగస్ఫూర్తి యువతకు స్ఫూర్తినిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జగిత్యాల పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు దూరిశెట్టి మమత, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల శ్రీనివాస్, కౌన్సిలర్ నిమ్మల నాగరాజు, ఆముదరాజు, గదాసు రాజేందర్, పవన్ సింగ్, జున్ను సంతోష్, సిరిపురం శ్రీనివాస్, కశెట్టి తిరుపతి, ఇట్యాల రాము, కొక్కుల ప్రభాకర్, ముద్దం నాగరాజు, మామిడాల కవిత, గడ్డల లక్ష్మి, చెన్నడి మధురిమ, పుప్పాల శివ, దొంగలి విజయ్, దూరిశెట్టి రమణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ స్కూళ్లలో ఫీజుల బోర్డు

# తప్పనిసరి: విద్యాశాఖ

తెలంగాణలోని ప్రైవేట్ పాఠశాలలు తరగతుల వారీగా ఫీజుల వివరాలను తప్పని సరిగా పాఠశాల ప్రాంగణంలో ప్రదర్శించడంతో పాటు విద్యాశాఖ ఎడ్యుకేషన్ పోర్టల్‌లో కూడా అప్లోడ్ చేయాలని రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. ఫీజుల వివరాలను బహిరంగంగా ప్రదర్శించని పాఠశాలలకు షోకాజ్ నోటీసులు జారీ చేస్తామని, నిబంధనలు పాటించని యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకుంటామని విద్యాశాఖ హెచ్చరించింది. తల్లిదండ్రు లకు ఫీజుల విషయంలో పూర్తి పారదర్శకత ఉండేలా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. రాష్ట్రంలోని పలు ప్రైవేట్ పాఠశాలలు నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతులకే ఏడాదికి రూ. 30 వేల నుంచి లక్ష రూపాయలకు పైగా ఫీజులు వసూలు చేస్తున్నాయనే విమర్శలు ఉన్నాయి. అంతే కాకుండా పుస్తకాలు, యూనిఫాం లను పాఠశాలల నుంచే కొనుగోలు చేయాలని షరతులు విధిస్తూ అదనపు భారం మోపుతున్నారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రైవేట్ పాఠశాలల ఫీజుల నియంత్రణకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని, తమిళనాడు తరహాలో ఫీజుల నియంత్రణ వ్యవస్థను అమలు చేయాలని పలువురు తల్లిదండ్రులు కోరుతున్నారు. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర విద్యాశాఖ ఫీజుల ప్రదర్శన, వివరాల అప్లోడ్‌పై తాజా ఆదేశాలు జారీ చేసింది.




## కొత్తపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ:



భీమారం(మంచిర్యాల),అర్జున్ సమాచారం, ఆగస్టు 7:

కొత్తపల్లి గ్రామానికి చెందిన యాసం శ్రీనివాస్ తన సేవాభావాన్ని మరోసారి చాటుకున్నారు. శుక్రవారం తన సొంత ఖర్చుతో ఎంపీపీఎస్ కొత్తపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు 45 భోజన ప్లేట్లను పంపిణీ చేశారు. ప్రస్తుతం ఆయన కోటపల్లి మండలంలోని సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో హాస్టల్ వార్డెన్ గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులకు ప్లేట్లను అందజేసిన యాసం శ్రీనివాస్ మాట్లాడుతూ, "పిల్లలే దేశ భవిష్యత్తు. వారి విద్యాభివృద్ధికి, అవసరాలకు తోడ్పాటు అందించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత. ఈ ప్లేట్లు విద్యార్థులకు ఉపయోగపడతాయని ఆశిస్తున్నాను," అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్. శ్రీనివాస్, ఉపాధ్యాయులు, గ్రామ సర్పంచ్ దుర్గం తిరుపతి, వార్డు సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సోవా-రిగ్పాకు ప్రపంచ స్థాయి గుర్తింపు తీసుకురావడమే లక్ష్యం: కేంద్ర మంత్రి ప్రతాపరావు జాధవ్



సోవా-రిగ్పా వైద్య విధానాన్ని శాస్త్రీయ పరిశోధనల ఆధారంగా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన ఆరోగ్య వ్యవస్థగా అభివృద్ధి చేయాలని కేంద్ర ఆయుష్ శాఖ సహాయ మంత్రి (స్వతంత్ర బాధ్యత) ప్రతాపరావు జాధవ్ అన్నారు. న్యూఢిల్లీలో జరిగిన నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోవా-రిగ్పా రెండో గవర్నింగ్ బాడీ సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ సోవా-రిగ్పా అభివృద్ధి కేవలం మౌలిక వసతుల కల్పనకే పరిమితం కాకుండా, శాస్త్రీయ పరిశోధనలు, ఉన్నత విద్యా ప్రమాణాలు, అంతర్జాతీయ ప్రమాణాల రూపకల్పన, దేశవ్యాప్త విస్తరణపై దృష్టి సారించాలని సూచించారు. భారతదేశంతో పాటు ప్రపంచవ్యాప్తంగా సోవా-రిగ్పాను ప్రధాన వైద్య విధానంగా నిలబెట్టడమే లక్ష్యమని తెలిపారు. సోవా-రిగ్పాను ఆధారాలతో నిరూపితమైన వైద్య విజ్ఞాన వ్యవస్థగా ప్రపంచానికి పరిచయం చేయడానికి పరిశోధన కార్యక్రమాలను వేగవంతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకోసం ప్రత్యేక పరిశోధనా మండలి ఏర్పాటు తొలి కీలక అడుగు అవుతుందని పేర్కొన్నారు. సంప్రదాయ జ్ఞానాన్ని ఆధునిక శాస్త్రీయ పరిశోధనలతో అనుసంధానం చేసి, ప్రపంచ స్థాయి ప్రమాణాలతో ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోవా-రిగ్పా కేవలం లడఖ్‌కు చెందిన సంస్థ మాత్రమే కాదని, మొత్తం భారత హిమాలయ ప్రాంత వైద్య వారసత్వానికి సంరక్షక సంస్థగా అభివృద్ధి చెందాలని మంత్రి అన్నారు. హిమాలయ ప్రాంతాల్లో లభించే అరుదైన ఔషధ మొక్కల సంరక్షణ, సాగు, బయో-ప్రాస్పెక్టింగ్, అటవీ ఆధారిత కార్యక్రమాలను ప్రోత్సహించి స్థానిక సమాజాలను భాగస్వాములుగా చేయాలని సూచించారు. భోటీ భాషలో ఉన్న వందలాది సోవా-రిగ్పా వైద్య గ్రంథాలను సంరక్షించాల్సిన అవసరం ఉందని ప్రతాపరావు జాధవ్ తెలిపారు. తొలిదశలో వాటిని డిజిటలైజ్ చేసి, అనంతరం అనువాదాలు చేపట్టి పరిశోధకులు, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోవా-రిగ్పా, జ్ఞాన్ భారతమ్ మిషన్ లేదా ఇతర సమర్థ సంస్థల సహకారంతో వేగవంతం చేయాలని తెలిపారు. ఆయుష్ మంత్రిత్వ శాఖ కార్యదర్శి వైద్య రాజేష్ కోటేచా మాట్లాడుతూ భారతదేశ సంప్రదాయ వైద్య జ్ఞానాన్ని పరిరక్షిస్తూ, ఆధునిక శాస్త్రీయ విధానాలతో అభివృద్ధి చేసేందుకు మంత్రిత్వ శాఖ కట్టుబడి ఉందన్నారు. విద్య, వైద్యం, పరిశోధన, శిక్షణ రంగాల్లో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోవా-రిగ్పా కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. 2026లో పద్మశ్రీ పురస్కారం అందుకున్న నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోవా-రిగ్పా డైరెక్టర్ డాక్టర్ పద్మ గుర్మెట్‌ను గవర్నింగ్ బాడీ అభినందించింది. సోవా-రిగ్పా ప్రాచీన వైద్య విధానాన్ని పునరుద్ధరించడం, పరిరక్షించడం, సంస్థాగతంగా అభివృద్ధి చేయడంలో ఆయన చేసిన కృషిని సభ్యులు ప్రశంసించారు. డాక్టర్ పద్మ గుర్మెట్ సంస్థ ప్రగతి, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను గవర్నింగ్ బాడీకి వివరించారు. విద్యా కార్యక్రమాలు, వైద్య సేవలు, పరిశోధనలు, ఔషధ మొక్కల సంరక్షణ, ప్రజల్లో అవగాహన కార్యక్రమాలపై సంస్థ చేపడుతున్న చర్యలను వివరించారు. భోటీ భాషలో "స్వస్థత జ్ఞానం" అనే అర్థం కలిగిన సోవా-రిగ్పా ప్రపంచంలోని పురాతన సంప్రదాయ వైద్య విధానాల్లో ఒకటి. భారత ప్రభుత్వం దీనిని ఆయుష్ వ్యవస్థలో గుర్తించింది. అమ్చి వైద్య విధానంగా ప్రసిద్ధి చెందిన ఇది భారత హిమాలయ ప్రాంతాలతో పాటు కొన్ని పొరుగు దేశాల్లో కూడా ఆచరణలో ఉంది. శాస్త్రీయ పరిశోధనలు, సంస్థాగత అభివృద్ధి, ప్రజలకు మరింత చేరువ చేయడం ద్వారా సోవా-రిగ్పాను ప్రపంచ స్థాయి సంపూర్ణ ఆరోగ్య కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ఆయుష్ మంత్రిత్వ శాఖ కట్టుబడి ఉందని సమావేశంలో స్పష్టం చేశారు.

## ఆగస్టు 13న ప్రపంచ ఆదివాసి దినోత్సవ వారోత్సవాల ముగింపు సభను జయప్రదం చేద్దాం.

దసలి రైతుల పై అటవీశాఖ అధికారుల దౌర్జన్యం

మంత్రిగారికి కనబడడం లేదా

ఆదివాసీల అభివృద్ధి కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు కేటాయించాలి.

తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం(తూ+తా) జిల్లా కమిటీ డిమాండ్

అర్జున్ సమాచారం( ప్రతినిధి"మంచిర్యాల ఆగస్టు 7.)

ఆగస్టు 9 ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో వారోత్సవాల నిర్వహించడానికి నిర్ణయించడం జరిగింది. అందులో భాగంగా చెన్నూరు పట్టణంలో విలేకరుల సమావేశం నిర్వహించడం ఈ ఈ సందర్భంగా తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు భాగాల రాజన్న ఎర్మ పున్నం మాట్లాడుతూ ప్రపంచ ఆదివాసి దినోత్సవ వారత్సవాల ముగింపు సభను చెన్నూరు పట్టణ కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆదివాసి దసలి రైతులపై అటవీశాఖ అధికారులు దౌర్జన్యాలు చేస్తుంటే ఈ నియోజకవర్గంలో ఉన్న మంత్రి వివేక్ గారికి ఎందుకు కనపడటం లేదని ప్రశ్నించారు తరతరాలుగా ఆధారపడి జీవిస్తున్న దసలీ మరియు పోడు రైతుల పై అటవీ అధికారులు దౌర్జన్యాలకు పాల్పడుతు అక్రమ కేసులు పెడుతున్నారని అనేకసార్లు వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ ఏనాడు కూడా పట్టించుకోకపోవడం అత్యంత దుర్మార్గం. ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీల అభివృద్ధి కోసం గ్రామాలకు రోడ్డు కరెంటు విద్యా వైద్యం కోసం నిధులు కేటాయించవలసి ఉన్నప్పటికీ నిధులు కేటాయించకపోవడం సిగ్గుచేటు. భవిష్యత్తులో ఆదివాసి హక్కుల సాధనకోసం, సంస్కృతిని కాపాడుకోవడానికి కొమరం భీం పోరాట స్ఫూర్తి తో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపైన యుద్ధం చేయవలసి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం నాయకులు మడే గణేష్, కోర్తే సమ్మయ్య, కొండపల్లి వెంకటి, తలండి మల్లేష్ లు పాల్గొన్నారు.



PRGI NO: TGTEL/25/A5514
అర్జున్ సమాచారం
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక
సినిమా
CINEMA



## వరుస ఫ్లాపుల తర్వాత

# శ్రీలీలకు బంపర్ ఆఫర్..

టాలీవుడ్‌లో ఒకప్పుడు వరుస అవకాశాలతో స్టార్ హీరోయిన్‌గా దూసుకెళ్లిన శ్రీలీల ఇప్పుడు కెరీర్‌లో కీలక దశను ఎదుర్కొంటోంది. 'పెళ్లి సందడి'తో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన ఈ అందాల భామ, 'ధమాకా' బ్లాక్‌బస్టర్ విజయంతో ఒక్కసారిగా స్టార్ హీరోయిన్ల జాబితాలో చేరింది. తన డ్యాన్స్, ఎనర్జీ, స్క్రీన్ ప్రెజెన్స్‌తో మంచి గుర్తింపు తెచ్చుకున్నప్పటికీ, ఆ తర్వాత నటించిన పలు చిత్రాలు ఆశించిన విజయాలు సాధించకపోవడంతో కెరీర్ కాస్త నెమ్మదించింది. వరుస పరాజయాల ప్రభావంతో తెలుగులో అవకాశాలు తగ్గిన నేపథ్యంలో, శ్రీలీల ఇప్పుడు ఇతర భాషలపై దృష్టి పెట్టింది. ఇప్పటికే బాలీవుడ్‌లో కార్తీక్ ఆర్యన్ సరసన ఓ భారీ చిత్రంలో నటించే అవకాశం దక్కించుకున్న ఈ భామకు తాజాగా కోలీవుడ్ నుంచి మరో ప్రతిష్టాత్మక ఆఫర్ వచ్చినట్లు సినీ వర్గాల్లో జోరుగా ప్రచారం సాగుతోంది. తమిళ సినీ వర్గాల సమాచారం ప్రకారం, సూపర్‌స్టార్ రజనీకాంత్ నటించనున్న ఓ భారీ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌లో శ్రీలీలను కథానాయికగా ఎంపిక చేసే దిశగా చర్చలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం రజనీకాంత్ వరుస భారీ చిత్రాలతో బిజీగా ఉండగా, ఆయన లైనప్‌లో ఉన్న ప్రాజెక్ట్‌లలో ఒకదానిలో శ్రీలీల నటించే అవకాశాలు ఉన్నాయని కోలీవుడ్‌లో వార్తలు వినిపిస్తున్నాయి. ఈ ప్రాజెక్ట్ ఖరారైతే, శ్రీలీల కెరీర్‌లో ఇది అత్యంత కీలకమైన అవకాశంగా నిలవనుంది. వరుస ఫ్లాపుల తర్వాత కూడా రజనీకాంత్ వంటి లెజెండరీ స్టార్ సరసన నటించే అవకాశం రావడం ఆమెకు మరోసారి కెరీర్‌ను గాడిలో పెట్టే ఛాన్స్‌గా భావిస్తున్నారు. ఈ సినిమా విజయం సాధిస్తే, దక్షిణాదితో పాటు బాలీవుడ్‌లోనూ శ్రీలీల క్రేజ్ మరింత పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి.






# ఓటీటీలోకి వచ్చేసిన అఖిల్ 'లెనిన్'..

అక్కినేని అఖిల్ హీరోగా దర్శకుడు మురళీ కిషోర్ అబ్బూరు తెరకెక్కించిన ఎమోషనల్ యాక్షన్ డ్రామా 'లెనిన్' ఈ ఏడాది టాలీవుడ్‌లో సంచలన విజయాన్ని అందుకున్న చిత్రాల్లో ఒకటిగా నిలిచింది. థియేటర్లలో మంచి వసూళ్లు సాధించి అఖిల్ కెరీర్‌లో మరో మైలురాయిగా నిలిచిన ఈ సినిమా కోసం ఓటీటీ ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూశారు. ఇప్పుడు వారి నిరీక్షణకు తెరపడింది. థియేటర్లలో విజయవంతంగా ప్రదర్శన జరుపుకున్న అనంతరం 'లెనిన్' చిత్రం ప్రముఖ ఓటీటీ వేదిక జీ5లో స్ట్రీమింగ్‌కు అందుబాటులోకి వచ్చింది. ముందుగా ప్రకటించిన సమయానికంటే కొన్ని గంటల ముందే ఈ సినిమా డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లో ప్రత్యక్షమవడంతో అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం 'లెనిన్' సినిమా తెలుగు వెర్షన్‌లో మాత్రమే స్ట్రీమింగ్ అవుతోంది. ఇతర భాషల డబ్బింగ్ వెర్షన్లు ఇంకా అందుబాటులోకి రాలేదు. దీంతో తెలుగు ప్రేక్షకులు ప్రస్తుతం ఈ చిత్రాన్ని జీ5లో వీక్షించవచ్చు. మిగతా భాషల విడుదలపై త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది. ఈ చిత్రంలో అఖిల్ అక్కినేని తన కెరీర్‌లోనే భిన్నమైన పాత్రలో కనిపించి నటనతో ప్రశంసలు అందుకున్నాడు. హీరోయిన్‌గా భాగ్యశ్రీ బోర్సే ఆకట్టుకోగా, దర్శకుడు మురళీ కిషోర్ అబ్బూరు ఎమోషన్, యాక్షన్ అంశాలను సమతూకంగా మేళవించి ప్రేక్షకులను మెప్పించారు.

# ఆ భ్రమ నుంచి బయటపడాలి!

యాక్షన్‌తో పాటు తనదైన శైలిలో చక్కటి కామెడీని పండిస్తూ ప్రేక్షకుల్ని అలరిస్తుంటారు హీరో వరుణ్‌తేజ్. ఆయన నటించిన తాజా చిత్రం 'కొరియన్ కనకరాజు' నేడు ప్రేక్షకుల ముందుకొస్తున్నది. మేర్లపాక గాంధీ దర్శకత్వంలో హారర్, సూపర్‌నేచురల్ ఎలిమెంట్స్‌తో ఈ సినిమాను తెరకెక్కించారు. యూవీ క్రియేషన్స్, ఫస్ట్‌ఫ్రేమ్ సంస్థలు నిర్మించాయి. నాన్‌స్టాప్ ఎంటర్‌టైనర్ ఇదని, రెండున్నర గంటల పాటు ప్రేక్షకుల్ని నవ్వుల్లో ముంచెత్తుతుందని వరుణ్‌తేజ్ చెప్పారు. ఈ నేపథ్యంలో గురువారం ఆయన విలేకరులతో ముచ్చటించారు. దర్శకుడు గాంధీ ఈ కథ చెప్పినప్పుడు నవ్వుతూనే ఉండిపోయా. కోవిడ్ తర్వాత ఎక్కువగా సీరియస్, యాక్షన్ సినిమాలొచ్చాయి. ఎప్పటి నుంచో హాస్య ప్రధానంగా ఓ సినిమా చేయాలనుకుంటున్నా. ప్రేక్షకుల్ని రెండున్నర గంటల పాటు నవ్వించాలనే ఉద్దేశ్యంతో ఈ సినిమా చేశాను. పొడవుగా, భారీ కటౌట్‌తో కనిపించే హీరోలకు కామెడీ సినిమాలు అంతగా సెట్‌కావనే అభిప్రాయం ఉంది. ఆ భ్రమ నుంచి బయటకు రావాలి. నిజానికి నటుడు అన్ని రకాల పాత్రలు చేయాలి. పాత్రను సరిగ్గా డిజైన్ చేస్తే అద్భుతంగా కామెడీ పండుతుంది.



# ఫ్యామిలీ యాక్షన్ డ్రామా


విక్రమ్ సహిదేవ్, సంధ్యావశిష్ట, తారక్ పొన్నప్ప ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం'అనకాపల్లి' త్వరలో ప్రేక్షకుల ముందుకొస్తున్నది. ఖగేష్ తమ్మినేని దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని కాండ్రేగుల నాయుడు, త్రినాథరావు నక్కిన నిర్మించారు. బుధవారం ఆంధ్రప్రదేశ్‌లోని అనకాపల్లిలో ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నటుడు సోనూసూద్ ముఖ్యఅతిథిగా హాజరై చిత్ర బృందానికి శుభాకాంక్షలు అందించారు. తన సొంత ఊరు అనకాపల్లిలో ఈ వేడుక జరగడం ఆనందంగా ఉందని, ఫ్యామిలీ..యాక్షన్ అంశాల కలబోతగా ఈ సినిమా ఆకట్టుకుంటుందని నిర్మాత త్రినాథరావు నక్కిన తెలిపారు. అనకాపల్లిలోని రియల్ లొకేషన్లలో షూటింగ్ చేశామని నిర్మాత కాండ్రేగుల నాయుడు చెప్పారు. ఈ వేడుకలో చిత్రబృందమంతా పాల్గొన్నారు.



# నెగెటివ్ ప్రచారాన్ని తిప్పికొట్టాం!

దర్శకుడిగా, రచయితగా, నిర్మాతగా విజయవంతమైన సినీ ప్రయాణాన్ని కొనసాగిస్తున్నారు సాయిరాజేష్. హృదయకాలేయం, కొబ్బరిమట్ట, బేబి చిత్రాలతో డైరెక్టర్‌గా.. కలర్‌ఫొటో, చెన్నై లవ్‌స్టోరీ సినిమాలతో రచయితగా సత్తాచాటారాయన. మరో నిర్మాత ఎస్‌కేఎన్‌తో కలిసి సాయిరాజేష్ నిర్మించిన 'చెన్నైలవ్‌స్టోరీ' ఇటీవలే విడుదలై బాక్సాఫీస్ వద్ద యాభైకోట్ల వసూళ్లను రాబట్టింది. ఈ నేపథ్యంలో గురువారం చిత్ర కథారచయిత, నిర్మాత సాయిరాజేష్ విలేకరులతో ముచ్చటించారు.

'చెన్నైలవ్‌స్టోరీ' ప్రీమియర్స్ వేసినప్పుడు కొన్ని సన్నివేశాల్లో ప్రేక్షకుల నుంచి మేము అనుకున్న హైరెస్పాన్స్ కనిపించలేదు. దాంతో కాస్త భయపడ్డాం. రెండుమూడురోజుల తర్వాత సినిమాపై పూర్తి పాజిటివ్ బజ్ క్రియేట్ అయింది. ఈ సినిమా విషయంలో మొదటి రెండు రోజులు సోషల్‌మీడియాలో నెగెటివ్ ప్రచారం జరిగింది. కొంతమంది వాకౌట్ అంటూ ప్రచారం చేశారు. నిజంగా ప్రేక్షకులు వాకౌట్ చేస్తే 50కోట్ల వసూళు దక్కేవి కాదు కదా. సోషల్‌మీడియా నెగెటివ్ కాంపెయిన్‌ను తిప్పికొట్టడానికి మేము కూడా ప్రచారాన్ని ముమ్మరం చేశాం.



# వివరాల సేకరణను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి

## రాష్ట్ర జనగణన సంచాలకులు భారతి హోళ్లికేరి.

**అర్జున్ సమాచారం జులై 07 మంచిర్యాల జిల్లా.ప్రతినిధి:**

ఆగస్టు 07, 2026:జనగణన--2027 కార్యక్రమంలో భాగంగా జిల్లా జనగణన హ్యాండ్‌బుక్ తయారీకి అవసరమైన గ్రామ డైరెక్టరీ, పట్టణ డైరెక్టరీ వివరాల సేకరణను నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర జనగణన సంచాలకులు భారతి హోళ్లికేరి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర జన గణన సంచాలకులు మాట్లాడుతూ భారత ప్రభుత్వ రిజిస్ట్రార్ జనరల్, జనగణన కమిషనర్ కార్యాలయం- న్యూఢిల్లీ, తెలంగాణ రాష్ట్ర జనగణన సంచాలకుల కార్యాలయం మార్గదర్శకాల మేరకు జిల్లాల పరిధిలో అన్ని చార్జ్‌ల పరిధిలో ఫీల్డ్ ఫంక్షనరీలకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ఈ శిక్షణల ద్వారా సమాచార సేకరణ, నమోదు ప్రక్రియలో ఏకరూపత, ఖచ్చితత్వం, నాణ్యతను నిర్ధారించేందుకు సమగ్ర అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. గ్రామాలు, పట్టణాలకు సంబంధించిన విద్య, ఆరోగ్యం, త్రాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, విద్యుత్, రహదారులు, రవాణా, బ్యాంకింగ్ సేవలు, పోస్టల్ సేవలు, వ్యవసాయం, మార్కెటింగ్ సౌకర్యాలు, సామాజిక, ఆర్థిక మౌలిక వసతులు, ప్రభుత్వ సేవలు తదితర అంశాలకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని సేకరించి జిల్లా జనగణన హ్యాండ్‌బుక్ వెబ్ పోర్టల్‌లో నమోదు చేసే విధానంపై క్షేత్ర సిబ్బందికి తగు శిక్షణ అందించాలని తెలిపారు. చార్జ్ అధికారులు తమ పరిధిలోని ఫీల్డ్ ఫంక్షనరీలకు అవసరమైన సాంకేతిక సహకారం అందించడంతో పాటు, వివిధ శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని ప్రతి గ్రామం, పట్టణానికి సంబంధించిన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి నమోదు చేయాలని సూచించారు. నమోదయ్యే ప్రతి సమాచారం సంపూర్ణంగా, ఖచ్చితంగా, నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. హ్యాండ్ బుక్ పార్ట్ - ఎ లో గ్రామ, పట్టణ



డైరెక్టరీలు, పార్ట్ - బి లో ప్రాథమిక గణన సారాంశం ఉంటాయని తెలిపారు. మొబైల్ యాప్, వెబ్ పోర్టల్, అవసరమైతే భౌతిక షెడ్యూల్ ద్వారా సమాచార సేకరణ జరుగుతుందని తెలిపారు. ఛార్జ్ అధికారుల బాధ్యతలు, ఫీల్డ్ సిబ్బంది నియామకం, యూజర్ ఐడీల సృష్టి, శిక్షణ నిర్వహణ, ఫీల్డ్ వర్క్ పర్యవేక్షణ, డేటా ధృవీకరణ, గౌరవ వేతనాల పంపిణీ, నిర్ణీత గడువులో పనుల పూర్తి వంటి అంశాలు పొందుపరచబడి ఉంటాయని, డేటా నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, గ్రామ/పట్టణ కోడ్లు సక్రమంగా నమోదు చేయాలని, తప్పనిసరి వివరాలన్నీ నమోదు చేయాలని, డూప్లికేట్ సమాచారం లేకుండా సంబంధిత శాఖల రికార్డులతో సరిపోలే విధంగా సమాచారాన్ని నమోదు చేయాలని తెలిపారు. డేటా భద్రత పరంగా యూజర్ ఐడీ, పాస్‌వర్డ్‌లను గోప్యంగా ఉంచాలని, అధికారిక యాప్, పోర్టల్ మాత్రమే ఉపయోగించాలని, అధికారిక సమాచారాన్ని సోషల్ మీడియా / వ్యక్తిగత మెసేజింగ్ ద్వారా పంచరాదని, పని పూర్తయిన వెంటనే లాగ్ అవుట్ చేయాలని తెలిపారు. అలాగే ఫీల్డ్ స్థాయిలో ఎదురయ్యే సమస్యల పరిష్కారం కోసం సహాయ వ్యవస్థ అందుబాటులో ఉంటుందని తెలిపారు. జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ నుండి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మొహమ్మద్ విలాయత్ అలీ, సంబంధిత అధికారులు హాజరయ్యారు. అనంతరం జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జనగణన హ్యాండ్‌బుక్ భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికలు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల రూపకల్పన, మౌలిక వసతుల అభివృద్ధి, విధాన నిర్ణయాలు, పరిశోధనలకు ప్రామాణిక సమాచార గ్రంథంగా ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ ప్రక్రియలో భాగస్వాములైన అన్ని చార్జ్ అధికారులు, ఫీల్డ్ ఫంక్షనరీలు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి, సమాచార సేకరణ, వెబ్ పోర్టల్‌లో నమోదు ప్రక్రియను నిర్దేశిత గడువులోగా విజయవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. జిల్లాకు సంబంధించిన గ్రామీణ, పట్టణ ప్రాంతాల సామాజిక, ఆర్థిక, మౌలిక వసతులపై సమగ్ర సమాచారాన్ని అందుబాటులోకి తీసుకువచ్చి, భవిష్యత్ ప్రణాళికాబద్ధ అభివృద్ధికి బలమైన పునాది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి నరేంద్ర రాథోడ్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, ముఖ్య ప్రణాళిక అధికారి, ఉప గణాంక అధికారి రాజేందర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పన్నూర్‌లో దోమల నివారణకు విస్తృతంగా ఫాగింగ్

### వర్షాకాల వ్యాధుల నియంత్రణకు ముందస్తు చర్యలు చేపట్టిన గ్రామ పంచాయతీ



**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, ఆగస్టు 07**

రామగిరి మండలం పన్నూర్ గ్రామ పంచాయతీ పరిధిలో దోమల ద్వారా వ్యాపించే డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా వంటి వ్యాధులను నివారించేందుకు ముందస్తు చర్యలు చేపట్టారు. గ్రామ సర్పంచ్ చిందం మహేష్ ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా ప్రతిరోజూ అర్ధరాత్రి వేళల్లో విస్తృతంగా ఫాగింగ్ నిర్వహిస్తున్నారు.పన్నూర్ సెంటినరీ కాలనీలోని జోన్-1, జోన్-2, టీ-2 క్వార్టర్స్, శ్రీలంక క్వార్టర్స్, వకీల్‌పల్లె, శివరాం నగర్, విద్యానగర్ తదితర ప్రాంతాల్లో ఫాగింగ్ యంత్రాల సహాయంతో దోమల నివారణ చర్యలు చేపట్టారు. వర్షాకాలంలో దోమల ఉధృతి పెరిగే అవకాశం ఉన్నందున ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ముందస్తుగా ఫాగింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కావేటి మల్లేశ్వరి, వార్డు సభ్యులు రమాదేవి, అరుణ, వైష్ణవి, రఘుపతి, ప్రశాంత్, ప్రదీప్‌తో పాటు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. గ్రామ పరిధిలో పారిశుధ్య చర్యలను మరింత విస్తృతం చేసి దోమల వృద్ధికి కారణమయ్యే పరిసరాలను శుభ్రంగా ఉంచాలని గ్రామ ప్రజలకు సూచించారు.

## కడెం ప్రాజెక్టు నీటిని వెంటనే కాల్వల ద్వారా విడుదల చేసి రైతులకు సాగునీరు అందించాలి -- జన్నారం మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు, పేరం శ్రీనివాస్

**జన్నారం ప్రతినిధి : అర్జున్ సమాచార్ఆగస్టు 7**




కడెం ప్రాజెక్టులో వృథాగా పోతున్న నీటిని వెంటనే కాల్వల ద్వారా విడుదల చేసి రైతుల పొలాలకు సాగునీరు అందించాలని జన్నారం మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు, కామన్‌పల్లి సర్పంచ్ పేరం శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రస్తుతం రైతులు సాగునీటి కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రాజెక్టులో ఉన్న నీటిని వృథాగా కిందకు వృధా పోనివ్వకుండా ప్రతి నీటి బొట్టును రైతుల పంటలకు ఉపయోగపడేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు వెంటనే స్పందించి కాల్వల ద్వారా నీటిని విడుదల చేయాలని, లేకపోతే రైతులు మరింత నష్టపోయే పరిస్థితి ఏర్పడుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

## డీసీఎం వ్యాన్ ను ఢీకొని ద్విచక్ర వాహనదారుడు దుర్మరణం

**అర్జున్ సమాచారం. ఆగస్టు7..ముత్తారం. ప్రతినిధి**

ఆగివున్న డిసిఎమ్ వ్యాన్ ను డీ కొని గోదావరిఖని నివాసి దాడి రాజేందర్ (65) రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందిన ఘటన ముత్తారం మండలం కేశనపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ముత్తారంలో నిర్మాణ పనులు పూర్తిచేసుకుని ముత్తారం నుండి గోదావరిఖనికి పనులు ముగించుకొని ఎూా శూ ద్విచక్ర వాహనంపై తిరిగి వెళ్తున్న రాజేందర్ శ్రీనివాస్ హోటల్ ముందు రోడ్డు పక్కన నిలిపి ఉన్న డీసీఎం వ్యాన్ ను ఢీకొట్టడంతో తీవ్ర గాయాలై అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు.డీసీఎం



వ్యాన్ డ్రైవర్ హోటల్‌లో అన్నం తినేందుకు వాహనాన్ని రోడ్డుపక్కన నిలిపి వెళ్లిన సమయంలో ఈ ప్రమాదం జరిగినట్లు తెలిసింది. మృతుడు నిర్మాణ కూలి పనులు చేస్తూ జీవనం సాగిస్తూన్న రాజేందర్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో బాదిత కుటుంబం కుటుంబంలో విషాదం చోటుచేసుకుంది సంఘటన స్థలానికి ముత్తారం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న ట్లు తెలిపారు

## కొత్తపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు 45 భోజన ప్లేట్ల పంపిణీ

**కొత్తపల్లి, ఆగస్టు 7 (అర్జున్ సమాచారం):**

కొత్తపల్లి గ్రామానికి చెందిన యాసం శ్రీనివాస్ తన ఉదారతను చాటుకుంటూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉపయోగపడే విధంగా 45 భోజన ప్లేట్లను స్వంత ఖర్చుతో అందజేశారు. శుక్రవారం ఎంపీపీఎస్ (ప్రాథమిక పాఠశాల) కొత్తపల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో ఈ ప్లేట్లను విద్యార్థులకు పంపిణీ చేశారు.యాసం శ్రీనివాస్ ప్రస్తుతం కోటపల్లి మండలంలోని సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో హాస్టల్ వార్డెన్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "పిల్లలే దేశ భవిష్యత్తు. వారికి అవసరమైన చిన్నపాటి సహాయం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత. ఈ ప్లేట్లు విద్యార్థులకు ఉపయోగపడతాయని ఆశిస్తున్నాను," అని తెలిపారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్. శ్రీనివాస్ మాట్లాడుతూ, విద్యార్థుల అవసరాలను గుర్తించి స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన యాసం శ్రీనివాస్ సేవాభావం అభినందనీయమని పేర్కొన్నారు. సమాజంలోని దాతలు కూడా ఇలాంటి సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దుర్గం తిరుపతి, ఉపాధ్యాయులు, గ్రామ వార్డు సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఇరిగేషన్ శాఖలో ఆషాఢ బోనాల వేడుకలు ఘనంగా..

### ముఖ్య అతిథిగా టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి.

**అర్జున్ సమాచారం జులై 07 మంచిర్యాల జిల్లా.ప్రతినిధి:**

మంచిర్యాల: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిర్వహించే ఆషాఢ బోనాల వేడుకలు ఇరిగేషన్ శాఖలో శుక్రవారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. టీఎన్జీవో మంచిర్యాల శాఖ అధ్యక్షులు నాగుల గోపాల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి ముఖ్య అతిథిగా, జిల్లా సహాధ్యక్షులు శ్రీపతి బాపురావు విశిష్ట అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా గడియారం శ్రీహరి మాట్లాడుతూ ఆషాఢ మాసంలో అమ్మవారిని భక్తి భావంతో ఆరాధించడం తెలంగాణ ప్రజల ఆచార సంప్రదాయంలో విశిష్ట స్థానాన్ని కలిగి ఉందన్నారు. అమ్మవారి కరుణతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.అనంతరం గడియారం శ్రీహరిని నిర్వాహకులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా సంయుక్త కార్యదర్శి రోశయ్య, నిర్వహణ కార్యదర్శి మోసిన్, సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి, అంజయ్య, జ్యోతి, అరుణ, ముత్తన్నతో పాటు పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.



## మల్యాల పీఎస్ పరిధిలో దారుణం..







**జగిత్యాల జిల్లాప్రతినిధి, అర్జున్ సమాచారం ఆగస్టు 07:**

మహిళపై సామూక అత్యాచారం..నలుగురిని అరెస్ట్ చేసిన మల్యాల పోలీసులు..నిందితుల్లో ఇద్దరు రౌడి షీటర్లు...బాధిత మహిళా నిజామాబాద్ జిల్లా మల్యాల పోలీస్ స్టేషన్ పరిధిలో.. ఈ నెల 3న ఓ మహిళపై సామూహిక అత్యాచారం జరిగినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై నలుగురిని అరెస్ట్ చేసి రిమాండుకు తరలించినట్లు.. మల్యాల సీఐ రాజ్‌కుమార్ తెలిపారు...

## కలెక్టరేట్‌లో ఘనంగా బోనాల వేడుకలు

**మేడ్చల్-మల్కాజిగిరి**

తెలంగాణ రాష్ట్ర పండుగైన బోనాల ఉత్సవాలను మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లో శుక్రవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.కలెక్టరేట్‌లోని భువనేశ్వరీ మాత ఆలయంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, విజయేందర్ రెడ్డి ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పోతరాజుల నృత్యాలు, డప్పు వాయిద్యాల నడుమ అధికారులు, ఉద్యోగులు బోనాలను కార్యాలయం నుంచి ఆలయం వరకు ఊరేగింపుగా తీసుకువెళ్లారు.మహిళా సిబ్బంది భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాలను సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by LINGAM RAJAIAH, and Printed at Vijaya Lakshmi Printing Press , H.No.12-180, Gouthaminagar,Mancheria, Mancherial Telangana-504208, and Published at H.No.12-180, Gouthami-nagar,Mancheria,Mancherial Telangana-504208. Editor: LINGAM RAJAIAH. PRGI. No. TGTEL/25/A5314, lingamrajaiahmncl@gmail.com,8121319896.